విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..


PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :109 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | సోమవారం 7 సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

# సీట్ల పంపకాలపై ఉత్కంఠ



- మున్సిపల్ ఎన్నికల్లో 80:15:5 ఫార్ములా
- టీడీపీ, బీజేపీ, జనసేన నాయకత్వాల్లో తర్జనభర్జన
- ఎక్కువ స్థానాలు కావాలని జనసేన పట్టుబట్టే అవకాశం
- వైఎస్సార్‌సీపీకి అగ్ని పరీక్షే
- చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ల స్థాయిలో తుది నిర్ణయం తీసుకోనున్నారు

**అమరావతి**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేసి విజయం సాధించిన టీడీపీ-బీజేపీ-జనసేన (కూటమి/ఎన్‌డీఏ) మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నాయి. అయితే సీట్ల పంపకం మీద ఇరుపార్టీల నేతల్లో చర్చలు సాగుతున్నాయి. టీడీపీలో 80:15:5 (టీడీపీ:జనసేన:బీజేపీ) ఫార్ములా ప్రస్తావన ఉంది. అయితే ఇంకా ఖరారు కాలేదు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ల స్థాయిలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఈ ఎన్నికల్లో జనసేన మరిన్ని సీట్లు (ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి కీలక కార్పొరేషన్లు) కోరుతోంది. బీజేపీ కూడా విశాఖ, రాజమహేంద్రవరం వివరాలు 2లో..

## కుప్పకూలిన హాస్టల్ భవనం

- ఐదుగురు మృతి- శిథిలాల కింద పలువురు-
- అమిత్ షా గోవా పర్యటన రద్దు
- ఢిల్లీ ఆర్‌కేపురంలోని సత్యనికేతన్ ప్రాంతంలో కూలిన హాస్టల్ భవనం
- సహాయ చర్యల్లో పాల్గొన్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, డీడీఎంఏ, ఎన్‌డీఆర్ఎఫ్





## ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్దాఖ్

- భారత్ అధికారిక పటాల ప్రకారమే ఉండాలి
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను భారత అధికారిక పటం ప్రకారమే చూపాలని భారత్ స్పష్టీకరణ
- తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే చిత్రణ తమకు ఆమోదయోగ్యం కాదని వెల్లడి

## స్వచ్ఛ గోదావరి పవిత్ర పుష్కరాలు



- వడివడిగా ఏర్పాట్లు
- వచ్చే ఏడాది ఘనంగా గోదావరి పుష్కరాలు
- 'స్వచ్ఛ గోదావరి-పవిత్ర పుష్కరాలు' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు
- పాత రేవుల మరమ్మతులు, కొత్త రేవుల నిర్మాణం

**అమరావతి**

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ ప్రతిష్ఠాత్మక వేడుకల కోసం 'స్వచ్ఛ గోదావరి-పవిత్ర పుష్కరాలు' అనే పేరుతో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ప్రభుత్వం అదనపు నిధులను కూడా కేటాయించింది. పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల సమన్వయంతో ముందుగా స్నానఘట్టాల (రేవుల) ప్రక్షాళన, కొత్త రేవుల నిర్మాణ పనులను వివరాలు 2లో..

## పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

- డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకారం
- 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యం!
- "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం
- 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం : కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## పొగాకు రైతులకు భరోసా



- 'నో--బిడ్'లు తగ్గుముఖం.. కొనుగోలుదారుల పోటీతో మెరుగవుతున్న ధరలు
- వేలం కేంద్రాలను నిరంతర పర్యవేక్షణ: మంత్రి అచ్చెన్నాయుడు
- రైతులకు మెరుగైన మార్కెట్, గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు
- సెప్టెంబర్ 4 నాటికి 132 వేలం రోజుల్లో 86.59 మిలియన్ కిలోల పొగాకు మార్కెట్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో 2025--26 ఎఫ్‌సీవీ పొగాకు వేలాల్లో ఇటీవల మార్కెట్ పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు, మార్గదర్శకత్వంతో పొగాకు రైతులకు మెరుగైన మార్కెట్, గిట్టుబాటు వివరాలు 2లో..




## విద్యార్థుల గొంతు వినండి

- లేదంటే 'ఛత్రోం కీ గూంజ్' తీవ్రమవుతుంది: రాహుల్
- మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థుల నిరసనలపై రాహుల్ గాంధీ స్పందన
- పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- ఎంపీఎస్‌సీ విశ్వసనీయతను దెబ్బతీశారంటూ బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణ

## ఏపీ పర్యాటకానికి మహర్దశ

- రూ.419 కోట్ల ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- స్వదేశ్ దర్శన్, ప్రసాద్ పథకాల్లో రూ.419 కోట్ల ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా
- అరకు, అరసవల్లి, గన్నవరం, వేదగిరి ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ఆమోదం
- ప్రాజెక్టుల పనులకు త్వరలో టెండర్లు పిలవనున్న ప్రభుత్వం
- స్వదేశ్ దర్శన్, ప్రసాద్ పథకాల్లో రూ.419 కోట్ల ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా



**అమరావతి**

ప్రకృతి సోయగానికి నిలువుటద్దం పట్టే కొండ కోనలు, సహజసిద్ధ జల పాతాలు, నదుల పరవళ్లు, విశాల సముద్ర తీరం, ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలు, వైభవాన్ని చాటే చారిత్రక ప్రదేశాలు, వారసత్వానికి ప్రతీకైన కోటలు ఇలాంటి విభిన్నమైన పర్యాటక ప్రాంతాల సమాహారం ఆంధ్రప్రదేశ్. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల గొప్పతనాన్ని అందరికీ పరిచయం చేసేలా ముందుకు సాగుతోంది కూటమి ప్రభుత్వం. ఈ రంగాన్ని ఆదాయ వనరుగా మార్చుకోవడంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. ఇటీవలి కాలంలో ఈ దిశగా ముమ్మర ప్రయత్నాలు జరుగుతుండటంతో పర్యాటక ప్రాంతాల్లో వసతులు మెరుగవుతున్నాయి. తాజాగా స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్ పథకాల కింద మొత్తం రూ.419.30 కోట్లతో అరకు, అరసవల్లి, గన్నవరం, వేదగిరి ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించింది. ఈ ప్రాజెక్టుల పనులకు ప్రభుత్వం త్వరలో టెండర్లు పిలవనుంది. స్వదేశ్ దర్శన్ పథకంలో రూ.152 కోట్లతో ఇప్పటికే అరకు గుహలు, సూర్యలంక బీచ్ అభివృద్ధి వివరాలు 2లో..



## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

- అందనంత దూరంలో మీరు
- అందుకే ప్రచారాలు అవసరం
- మోదీపై ఖర్గే విమర్శలు
- ప్రధాని మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలపై మల్లికార్జున ఖర్గే స్ట్రాంగ్ కౌంటర్

# 'స్వచ్ఛ గోదావరి-పవిత్ర పుష్కరాలు'

-మొదటిపేజీ తరువాయి

చేపట్టనున్నారు.

ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ప్రవహించే అఖండ గోదావరి, వశిష్ఠ, గౌతమి నదులకు కుడి, ఎడమ వైపున పుష్కర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అక్కడ ఉన్న 238 పాత రేవులకు అవసరమైన మరమ్మతులు చేయనున్నారు. వీటితో పాటు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కొత్తగా మరో 16 రేవులను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పనులన్నింటి కోసం రూ. 210.05 కోట్ల అంచనాతో అధికారులు టెండర్లు పిలిచారు.

**తాగునీటి సదుపాయాలు**

పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు మెరుగుపరుస్తున్నారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, పోలవరం జిల్లాల పరిధిలో రూ.90 కోట్లతో 7 నియోజకవర్గాల్లో మొత్తం 111 రోడ్లను నిర్మించనున్నారు. అలాగే, రేవుల వద్ద భక్తుల కోసం రూ.10 కోట్లతో తాగునీటి సదుపాయం కల్పిస్తారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో 30కి పైగా సిమెంటు, తారురోడ్ల నిర్మాణ పనులు కూడా చేపట్టనున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల గుండా వశిష్ఠ గోదావరి ప్రవహిస్తోంది. ఇక్కడ తొలి దశలోనే రూ. 30 కోట్లకు పైగా ఖర్చు చేసి 34 రేవుల పనులను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం 20కి పైగా గ్రామాల పరిధిలోని స్నానాల రేవులు వరద మేటలతో నిండిపోయాయి. పెదమల్లం లాంటి ప్రాంతాల్లో అయితే రేవులు పూర్తిగా పూడిపోయాయి. ప్రధానమైన నరసాపురం, దొడ్డిపట్ల, సిద్ధాంతం, కోడేరు రేవుల



వద్ద మరుగుదొడ్ల సౌకర్యాలు లేవు. ఈ సమస్యలన్నింటినీ పుష్కరాల నాటికి పరిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**నవంబర్‌లో పనులు ప్రారంభం**

పుష్కరాల్లో స్నానాల రేవుల నిర్మాణమే కీలకం కాబట్టి ఈ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నిర్మాణాలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ మరో వారం రోజుల్లో ముగియనుందని ఇరిగేషన్ హెడ్‌వర్క్స్ జేఈలు సుధాకర్, పవన్‌కుమార్ తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే నవంబర్ నెలలో పనులను ప్రారంభిస్తామని వారు వెల్లడించారు.

## రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు నరకం

# కనీస వసతులు కరవు

రైల్వే రంగంలో ఎంతో సాంకేతికత పెరిగింది. రైళ్లు, స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో ప్రయాణికులకు మాత్రం కష్టాలు తీరడం లేదు. రాయదుర్గం, కల్యాణదుర్గం గ్రామీణం, గుత్తి, తాడిపత్రి, గుంతకల్లు తదితర రైల్వే స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు లేవు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్టేషన్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు.

**తాగునీరు, మరుగుదొడ్లు కరవు**

చాలా స్టేషన్లలో ప్రయాణికులు కూర్చునేందుకు కనీసం బెంచీలు లేవు. మరుగుదొడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఉన్న మరుగుదొడ్లను శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నాయి. కొన్నిచోట్ల మరుగుదొడ్లకు తాళాలు వేశారు. అధికారులను అడిగి తాళాలు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొత్త మరుగుదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కాలేదు. పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు బహిరంగంగా మూత్ర విసర్జన చేస్తున్నారు. తాగునీటి కోసం పైపులు వేసినా వాటికి కుళాయిలు బిగించలేదు. కొన్నిచోట్ల ఉప్పు నీరు వస్తోంది. ప్లాట్‌ఫారాలపై నిర్మించిన నీటి తొట్టెలు ధ్వంసమైనా మరమ్మతులు చేయడం లేదు. కనీసం అవసరమైన దుకాణాలు కూడా అందుబాటులో లేవు.

**ప్లాట్‌ఫారాలపై అగచాట్లు**

చాలా స్టేషన్లలో ప్లాట్‌ఫారాలపై ప్రయాణికులు తలదాచుకునేందుకు కనీసం షెల్టర్లు లేవు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రైళ్ల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. మరోవైపు ప్లాట్‌ఫారాల విస్తరణ, నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ప్రయాణికులు ఒక ప్లాట్‌ఫారం నుంచి మరో ప్లాట్‌ఫారానికి వెళ్లేందుకు ఫుట్



ఓవర్ బ్రిడ్జిలు లేవు. కొన్నిచోట్ల పై వంతెనలు నిర్మించినా అవి ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ప్రయాణికులు ప్రాణాలకు తెగించి పట్టాలు దాటుతున్నారు. రైల్వే స్టేషన్లలో వృద్ధులు, దివ్యాంగులకు అవస్థలు తప్పడం లేదు. దివ్యాంగుల కోసం ర్యాంపులు నిర్మించినా, వారికి అవసరమైన వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచలేదు. పై అంతస్తులకు లేదా వేరే ప్లాట్‌ఫారం మారేందుకు లిఫ్టుల సౌకర్యం లేదు. దీంతో వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగులు ఎత్తైన మెట్లు ఎక్కలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**శివారు స్టేషన్లు**

కొన్ని రైల్వే స్టేషన్లు పట్టణ శివారులో ఉన్నాయి. దీంతో ప్రయాణికులు స్టేషన్‌కు చేరుకోవడం చాలా కష్టంగా మా రింది. దీనికి తోడు రైల్వే అధికారులు తరచూ రైళ్లను శివారు ప్లాట్‌ఫారాలపై ఆపుతున్నారు. ప్రయాణికులు అక్కడికి చేరుకు నేలోపే దుండగులు ఆసరాగా తీసుకుని చోరీలకు పాల్పడుతు న్నారు. ప్రయాణికుల భద్రత గాలిలో కలిసిపోతోం ది. ఇప్పటి కైనా రైల్వే ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# సుదీర్ఘ పాదయాత్రకు జగన్

**కడప :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పాదయాత్ర అనేది కేవలం ఒక ప్రచార సాధనమే కాదు.. అధికార పీఠాన్ని దక్కించుకునే ఒక పొలిటికల్ మాస్టర్ స్ట్రోక్. తండ్రి వైఎస్సార్ అడుగుజాడల్లో నడిచి 2017లో సుదీర్ఘ పాదయాత్ర ద్వారా 2019లో ప్రభంజనం సృష్టించిన వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఇప్పుడు మరొకసారి అదే అస్త్రాన్ని ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని 2027 జూలై 8 నుంచి లేదా ఆ తర్వాతి నెలల్లో 2029 ఎన్నికలే లక్ష్యంగా సుదీర్ఘ పాదయాత్రను ప్రారంభించాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన మూడున్నరేళ్ల తర్వాత పూర్తిస్థాయిలో రోడ్డెక్కి, ఎన్నికల దాకా ప్రజల్లోనే ఉండటం ద్వారా ప్రజా మూడ్‌ను తమ వైపు తిప్పుకోవచ్చని వైసీపీ బలంగా నమ్ముతోంది.వైసీపీ అంచనాల ప్రకారం.. ప్రభుత్వ పదవీకాలం చివరి దశకు వచ్చేసరికి కూటమి ప్రభుత్వంపై సహజంగానే కొంత అసంతృప్తి లేదా వ్యతిరేకత మొదలవుతుంది. ఆ సమయానికే సరిగ్గా క్షేత్రస్థాయిలోకి వెళ్లి, ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యాలను ఎండగడుతూ, సంక్షేమ పథకాల కొరతను ఎత్తిచూపితే ప్రజల మూడ్ వేగంగా మారుతుందనేది జగన్ వ్యూహం. గతంలో కూడా 2017 నవంబర్ నుంచి 2019 ఎన్నికల వరకు సుమారు 14 నెలల పాటు నిరంతరం ప్రజల్లో ఉండటం వల్లనే 151 సీట్ల భారీ విజయం సాధ్యమైందని, అదే సెంటిమెంట్‌ను, రాజకీయ వ్యూహాన్ని మళ్లీ పునరావృతం చేయాలని భావిస్తున్నారు.అయితే, 2017 నాటి పరిస్థితులకు, ప్రస్తుత 2027-28 నాటి రాజకీయ పరిస్థితులకు భూమికి




ఆకాశానికి ఉన్నంత తేడా ఉందని చాలా మంది చెబుతున్నారు. 2017లో జగన్ ఒక నవ నాయకుడిగా , అవకాశం ఇవ్వాల్సిన కొత్త ఆశాకిరణంగా ప్రజల్లోకి వెళ్లారు. కానీ ఇప్పుడు ఆయన 5 ఏళ్ల పాలనా అనుభవాన్ని, ప్రజా తీర్పును చూసి ప్రతిపక్షంలో కూర్చున్న నాయకుడు. గతంలో తను ఇచ్చిన హామీలు, ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి లేదా వివాదాలపై కూటమి ప్రభుత్వం ఆయనను క్షేత్రస్థాయిలోనే డిఫెన్స్‌లో పడేసే ప్రమాదం ఉంది. అప్పట్లో అలా చేశారు.. ఇప్పుడు ఇలా అడుగుతున్నారు అనే ప్రశ్నలు ఆయనకు పెద్ద సవాలుగా మారవచ్చు.మరోవైపు, అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సైతం జగన్ యాత్రను తేలికగా తీసుకునే ప్రసక్తే లేదు. నాడు చంద్రబాబు ఒంటరిగా ఉంటే, నేడు పవన్‌కల్యాణ్ తోడ్పాటు, కేంద్రంలోని బీజేపీ అండదండలు కూటమికి బలంగా ఉన్నాయి. జగన్ పాదయాత్ర ప్రారంభించేనాటికే కౌంటర్ వ్యూహాలతో, ముఖ్యంగా సూపర్‌సిక్స్ హామీల అమలు, క్షేత్రస్థాయి సంక్షేమ ఫలాలను వేగవంతం చేయడం ద్వారా జగన్ పాదయాత్ర మైలేజ్‌ను తగ్గించడానికి కూటమి నాయకత్వం ప్రయత్నిస్తుంది. పైగా, జగన్ పాదయాత్ర వెళ్లే మార్గాల్లో ఎదురయ్యే ప్రజా నిలదీతలను తిప్పికొట్టడం వైసీపీ కేడర్‌కు పరీక్షగా మారనుంది. దీనికితోడు వైసీపీలో ఉన్న ప్రధాన లోపం ద్వితీయ శ్రేణి నాయకత్వం వికేంద్రీకరణ . ఒకప్పుడు జగన్ వెనక నడిచిన సీనియర్ నేతలలో కొందరు నిశ్శబ్దంగా ఉండటం, మరికొందరు పార్టీ వీడటం వల్ల క్షేత్రస్థాయి యంత్రాంగం బలహీనపడింది. కేవలం జగన్ ఇమేజ్ మీదనే మళ్లీ గెలవడం కష్టమని, బలమైన నియోజకవర్గ స్థాయి నేతలు లేకపోతే పాదయాత్ర తెచ్చిపెట్టే ఉత్సాహం ఓట్లుగా మారడం కష్టమనే అభిప్రాయం ఉంది. కేడర్‌లో మళ్లీ జోష్ నింపడం, నైరాశ్యంలో ఉన్న నేతలకు భరోసా ఇవ్వడం జగన్ ముందున్న తక్షణ కర్తవ్యం. ప్రతీసారి పాదయాత్ర ఒకే రకమైన ఫలితాన్ని ఇస్తుందనుకోవడం పొరపాటే. ప్రతిపక్ష నేతగా ప్రజల వద్దకు వెళ్లినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపే స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను, విశ్వసనీయతను చూపించగలిగితేనే పాదయాత్ర సక్సెస్ అవుతుంది. పాత ఫార్ములానే నమ్ముకోకుండా, సరికొత్త హామీలతో, పొరపాట్లను సరిదిద్దుకుంటూ జగన్ ప్రజల్లోకి వెళితేనే ఈ పాదయాత్ర 2.0 వైసీపీని మళ్లీ రేసులోకి తీసుకెళ్లే అవకాశాలు ఉంటాయి

## సీట్ల పంపకాలపై ఉత్కంఠ

-మొదటిపేజీ తరువాయి

మేయర్ సీట్లు కోరుతోంది. వైఎస్సార్‌సీపీ ఒక్కో సీటుపై పోరాడనున్నట్లు సిద్ధమవుతోంది. అయితే ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి అగ్ని పరీక్షగా మారనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల (మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు) ఎన్నికలకు సర్కార్ కీలక ముందడుగు వేసింది. శనివారం (సెప్టెంబర్ 5, 2026) ప్రభుత్వం కొత్త స్టాట్యూటరీ రూల్స్, జీవోలు జారీ చేసిన విషయం తెలిసిందే. మున్సిపల్ సవరణ చట్టం--2026 (ఆగస్టు 28 నుంచి అమలు) ప్రకారం మేయర్లు, చైర్‌పర్సన్‌లను ఇక ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలి. గతంలో కౌన్సిలర్లు ఎన్నుకునే విధానం మారింది. ప్రస్తుతం పూర్తి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాలేదు. అయితే సన్నాహాలు వేగంగా సాగుతున్నాయి. అక్టోబర్‌లో ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ వచ్చి, అక్టోబర్‌లో పోలింగ్ జరిగే అవకాశం ఉంది. కొన్ని నివేదికల్లో డిసెంబర్‌లోగా ప్రక్రియ పూర్తి చేయాలని కూడా ప్రస్తావన ఉంది.

**ప్రస్తుత షెడ్యూల్ వివరాలు:**

సెప్టెంబర్ 8 నుంచి 21 వరకు 59 యూఎల్‌బీల్లో (విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ సహా 58 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు కోసం 14 రోజుల ప్రక్రియ.

సెప్టెంబర్ 8--12: ఇంటింటి సర్వే.

సెప్టెంబర్ 21: వర్గాల వారీగా తుది ఓటర్ల జాబితా ప్రచురణ.

41 యూఎల్‌బీల్లో (హైకోర్టు ఆదేశాల తర్వాత డీలిమిటేషన్) ఓటర్ల జాబితాలు ఒక వారంలోగా ప్రచురణకు సిద్ధం.

23 యూఎల్‌బీల్లో కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

మొత్తం 123 యూఎల్‌బీల్లో దాదాపు 100 సంస్థలకు ఎన్నికలు జరగనున్నాయి (87 సంస్థల పదవీకాలం మార్చి 2026లో ముగిసింది).

నిబంధనలు

మేయర్/చైర్‌పర్సన్: ప్రత్యక్ష ఎన్నిక. ఐదేళ్ల పదవీకాలం. వార్డు సభ్యుడిగా కూడా పరిగణిస్తారు.

డిప్యూటీ మేయర్/వైస్ చైర్‌పర్సన్ : ఒకరు మాత్రమే (గతంలో ఇద్దరు). పరోక్ష ఎన్నిక.

నామినేషన్ డిపాజిట్: జనరల్ అభ్యర్థులకు రూ. 5,000, ఎస్సీ/ఎస్టీ/బీసీలకు రూ. 2,500.

గరిష్ఠం నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చు.

నోటరైజ్డ్ అఫిడవిట్ (క్రిమినల్ రికార్డు, ఆస్తులు, బాధ్యతలు, విద్యా అర్హతలు) తప్పనిసరి.

ఓటింగ్: బ్యాలెట్ పత్రాల బదులు ఈవీఎంలు. తొలిసారి నోటా అవకాశం.

నోటిఫికేషన్ నుంచి ఖర్చుల ఖాతాల సమర్పణ వరకు పూర్తి ప్రక్రియకు నియమాలు ఖరారు.

## పొగాకు రైతులకు భరోసా

-మొదటిపేజీ తరువాయి

ధర కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందన్నారు. తాను కూడా పొగాకు వేలం ప్రక్రియను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 4 నాటికి 132 వేలం రోజుల్లో 86.59 మిలియన్ కిలోల ఊఇఒ పొగాకు మార్కెట్ అయిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత సీజన్‌కు అనుమతించబడిన పంట పరిమాణం 142 మిలియన్ కిలోలు కాగా, అంచనా ఉత్పత్తి సుమారు 236 మిలియన్ కిలోలుగా ఉందన్నారు. ఇప్పటివరకు నమోదైన సగటు ధర కిలోకు రూ.209.83గా ఉందని వెల్లడించారు. గత ఏడాది ఇదే 132 వేలం రోజుల నాటికి 140.27 మిలియన్ కిలోల పొగాకు మార్కెట్ కాగా, తుది సగటు ధర కిలోకు రూ.248.86గా నమోదైందని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది అధిక ఉత్పత్తి కారణంగా మార్కెట్‌లో సర్ప్లస్ ఏర్పడటంతో కొంత ఒత్తిడి నెలకొన్నప్పటికీ, ఇటీవల వేలాల్లో కొనుగోలుదారుల స్పందన, పోటీ గణనీయంగా మెరుగుపడుతున్నాయని తెలిపారు. ఇటీవల వేలం కేంద్రాల్లో 'నో--బిడ్' బేల్స్ శాతం గణనీయంగా తగ్గిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రస్తుతం రోజువారీగా సగటున 11--12 శాతం వరకు 'నో--బిడ్'లు నమోదవుతున్నాయని, కొన్ని వేలం ప్లాట్‌ఫారమ్‌లలో ఇది 1--2 శాతం కంటే కూడా తక్కువగా ఉందన్నారు. 'నో--బిడ్'లు తగ్గడం, కొనుగోలు కార్యకలాపాలు పెరగడం, కొనుగోలుదారుల మధ్య పోటీ మెరుగుపడటం మార్కెట్‌లో సానుకూల సంకేతాలని మంత్రి అన్నారు. ప్రస్తుతం వారానికి సుమారు 10 మిలియన్ కిలోల పొగాకు మార్కెట్ అవుతోందని తెలిపారు. కొనుగోలుదారుల మధ్య పెరుగుతున్న పోటీ మెరుగైన ధరల సాధనకు దోహదపడుతోందన్నారు. పొగాకు పంట మార్కెటింగ్ ప్రక్రియను టొబాకో బోర్డు ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు, తయారీదారులు, ఎగుమతిదారులు, వ్యాపార ప్రతినిధులతో సమన్వయం చేస్తూ కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నామన్నారు. వేలాల్లో కొనుగోలుదారులు నిరంతరం పాల్గొనేలా చూడటం, మార్కెటబుల్ పొగాకును కొనుగోలు చేయడం, నివారించగల 'నో--బిడ్'లను తగ్గించడం, కొనుగోలు షెడ్యూల్‌ను క్రమబద్ధంగా కొనసాగించడం, పంటను త్వరితగతిన మార్కెట్ చేయడం వంటి అంశాలపై వ్యాపార వర్గాలతో చర్చలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, వ్యాపార వర్గాల ప్రతినిధులతో మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేశామని, సీనియర్ అధికారులు వేలం ప్లాట్‌ఫారమ్‌లను సందర్శిస్తూ క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని మంత్రి వివరించారు.----

## ఏపీ పర్యాటకానికి మహర్దశ

-మొదటిపేజీ తరువాయి

చేయడంతోపాటు

నాగార్జునసాగర్ వద్ద బుద్దిస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ నిర్మిస్తున్నారు.



**నాలుగు కొత్త ప్రాజెక్టులివే**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో రూ.101.07 కోట్లతో అరకు కల్చరల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. కొత్తవలసలో ఐటీడీఏకు చెందిన 19.23 ఎకరాల స్థలంలో దీన్ని అభివృద్ధి చేయనున్నారు. గిరిజన సంస్కృతి, స్థానిక వంటకాలు, అరకు కాఫీ, చిరుధాన్యాల ప్రత్యేకతలను పర్యాటకులకు పరిచయం చేయనున్నారు.

శ్రీకాకుళం జిల్లాలో ప్రసిద్ధ అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయ పరిసరాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూ.107.94 కోట్లతో 'అరసవల్లి సన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ఏర్పాటు చేయనున్నారు. నాగావళి నది ఒడ్డున ఉన్న చారిత్రక డచ్ హెరిటేజ్ భవనాన్ని పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురానున్నారు. డిజిటల్ ప్రదర్శనలు, మ్యూజియం, హస్తకళల అనుభవాలు, తదితర సదుపాయాలతో నాగావళి రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేస్తారు.

విజయవాడ విమానాశ్రయానికి కిలోమీటర్ దూరంలో సుమారు ఐదెకరాల విస్తీర్ణంలో రూ.176 కోట్లతో 'గన్నవరం మైస్ సెంటర్' ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను పరిచయం చేసే ఇమ్మర్సివ్ థియేటర్, ప్రసిద్ధ స్వీట్లు, జ్ఞాపికల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

నెల్లూరు జిల్లాలో వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రూ.34.29 కోట్లతో ప్రసాద్ పథకం అభివృద్ధి చేయనున్నారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా రాకపోకలు, క్యూల నిర్వహణ, వేచి ఉండే ప్రాంతాల్లో భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచనున్నారు. టూరిస్ట్ అమెనిటీ సెంటర్, వెయిటింగ్ హాళ్లు, కొత్త అన్నదాన భవనం, వంటశాల, ప్రవేశ ద్వారం, నడక మార్గాలు, ల్యాండ్‌స్కేపింగ్, భక్తుల పార్క్, కూర్చునే ప్రదేశాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించనున్నారు.

మరికొన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రతిపాదనలు : స్వదేశ్ దర్శన్ 2.0లో మరికొన్ని ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. మచిలీపట్నంలో కోస్టల్ ఎక్స్‌పీరియన్స్, మంగళగిరి ఆలయ పరిసరాల్లో పర్యాటక సదుపాయాలు, మంగళగిరి ఎకో పార్క్ అభివృద్ధి, నంద్యాల జిల్లాలో బెలూం గుహల్లో కేవ్ లైటింగ్, సందర్శకులకు సదుపాయాల కల్పన వంటివి వీటిలో ఉన్నాయి.

# జర్నలిస్టుల డే సందర్భంగా ఆర్యవైశ్య జర్నలిస్టులకు సత్కారం.



**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 06:** అనకాపల్లి పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల డే సందర్భంగా ఆర్యవైశ్య జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. సమాజానికి, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగు లోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

వార్తా సేకరణలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులకు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కారం నిర్వహించారు. జర్నలిస్టుల సంక్షేమానికి, వృత్తిపర మైన అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని వాసవి క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు అధ్యక్షుడు ఉద్దగిరి గోవింద కృష్ణ, కార్యదర్శి పట్నాల కృష్ణ మోహన రావు, కోశాధికారి టి.వి. బ్రహ్మాజీ రావు, వారోత్సవాల చైర్మన్ కుంచం కోటేశ్వర రావు, ప్రోగ్రాం చైర్మన్ పూసర్ల రాజా, వైస్ గవర్నర్ కెపివి స్వామి పిఆర్ఓ కెవి సత్యనారాయణ, ఆత్మకూరి వాసుదేవ రావు, గుండా గుప్తాజీ, సూర్య సుబ్బారావు కె సుబ్బారావు, కొల్లూరు సాయిరాం, సి.హెచ్ శ్రీరాములు, జి మరిడియ శెట్టి మరియు వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య జర్నలిస్టులు, సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జనసేన పార్టీ సమన్వయకర్తగా మధు సూదన్ రెడ్డి.

**ధర్మవరం,పెన్ సత్తా, సెప్టెంబర్ 06:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ కీలక బాధ్యతలను అప్పగించింది. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి ని హిందూపురం, కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్తగా పార్టీ తరఫున నియమించింది. వారితో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, సమన్వయం కోసం మరో 20 మంది సభ్యులతో కూడిన కోఆర్డినేషన్ టీమ్‌ను పార్టీ ఏర్పాటు చేసింది. ఈ బృందం ఆయా పార్లమెంట్ పరిధిలోని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు, గ్రామ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలమైన ప్రాతినిధ్యం సాధించేలా అభ్యర్థుల ఎంపిక, క్షేత్రస్థాయి పరిస్థితుల పై సమాచారం సేకరణ, నాయకులు, కార్యకర్తల సమన్వయం వంటి అంశాల్లో పనిచేయనుంది.



# రాష్ట్ర అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది



శ్రావణి అధ్యాపకురాలు

**ధర్మవరం,సెప్టెంబర్ 06 (పెన్ సత్తా)** రాష్ట్ర అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది అని రాష్ట్ర అవార్డు గ్రహీత పీవీ శ్రావణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయుల జాబితాను ఇటీవలే ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ ఇంటర్మీడియట్ కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్న వీరికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది.దీంతో సెప్టెంబర్ 5వ తేదీ గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా విజయవాడలోని ఏవన్ కన్వెన్షన్ హాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా పురస్కార పత్రముతో పాటు బంగారు పతకము 20 వేల రూపాయల విలువచేసే చెక్కును వారి చేతులమీదుగా అందుకున్నారు. 2013 లో మొట్టమొదటిసారిగా నాకు ఉద్యోగం వచ్చిందని పుట్టపర్తి మోడల్ కళాశాలలో పని చేశారని తెలిపారు.అనంతరం 2022 నుండి ధర్మవరం మోడల్ కళాశాలలో పనిచేస్తున్నారని తెలిపారు. మొట్టమొదటిసారిగా రాష్ట్ర అవార్డు రావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని,2025లో జిల్లా అవార్డు కూడా పొందాలని తెలిపారు.తదుపరి అకుంఠిత దీక్షతో విద్యార్థులకు నా వంతుగా విద్యను బోధిస్తూ బాధ్యతగా నిర్వర్తిస్తున్నానని తెలిపారు.ఏది ఏమైనా నాకు ప్రభుత్వం ద్వారా ఉత్తమ అవార్డు రావడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింతగా ఉత్తమ బోధన చేయుటకు కృషి చేస్తానని తెలిపారు.తదుపరి అవార్డు రావడం పట్ల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, అధ్యాపక,బోధ నేతర బృందం అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయు అవార్డు అందుకున్న జి. శ్రీనివాసులు

**ధర్మవరం, పెన్ సత్తా, సెప్టెంబర్ 06:**రాష్ట్ర అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది అని రాష్ట్ర అవార్డు గ్రహీత గట్టుపర్తి శ్రీనివాసులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయుల జాబితాను ఇటీవలే ప్రకటించింది.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్న గట్టుపర్తి శ్రీనివాసులు కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. దీంతో సెప్టెంబర్ 5 వ తేదీ గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా విజయవాడ లోని ఏవన్ కన్వెన్షన్ హాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా పురస్కార పత్రముతో పాటు బంగారు పతకము 20వేల రూపాయల విలువచేసే చెక్కును వారి చేతులమీదుగా అందుకున్నారు. తాను పూర్తిగా పేదరికంలో జన్మించానని,నా తల్లి చిన్న వయసులోనే మృతి చెందిందని, 2021లో అధ్యాపకునిగా రాయదుర్గం కు ఉద్యోగం వచ్చిన నెలకే మా నాన్న కూడా మృతి చెందడం జరిగిందని తెలిపారు. తదుపరి అకుంఠిత దీక్షతో విద్యార్థులకు నా వంతుగా విద్యను బోధిస్తూ బాధ్యతగా నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు తాను రాయదుర్గం అనంతపురంలో అధ్యాపకునిగా పనిచేస్తూ 2021 అక్టోబర్ నెలలో ధర్మవరం కళాశాలలో అధ్యాపకునిగా చేరడం జరిగిందని తెలిపారు.2023లో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతులమీదుగా తాను అవార్డు కూడా తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఏది ఏమైనా నాకు ప్రభుత్వం



ద్వారా ఉత్తమ అవార్డు రావడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింతగా ఉత్తమ బోధన చేయుటకు కృషి చేస్తానని తెలిపారు.తదుపరి అవార్డు రావడం పట్ల ప్రిన్సిపాల్ ప్రశాంతి, అధ్యాపక,బోధ నేతర బృందం అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మిస్సిసాగాలో ఘనంగా మహానేత వైయస్ఆర్ వర్ధంతి కార్యక్రమం

**మిస్సిసాగా, కెనడా పెన్ సత్తా, సెప్టెంబర్ 06:**: మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కెనడాలోని మిస్సిసాగాలో వైయస్ఆర్‌సీపీ కెనడా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైయస్ఆర్ ప్రజాసేవ, పేదలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు, దూరదృష్టితో కూడిన నాయకత్వం, ప్రజల పట్ల ఆయన చూపిన నిబద్ధతను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్మరించుకున్నారు.

**వైయస్ఆర్ ఆశయాలే స్ఫూర్తిగా..**

వైయస్ఆర్ కేవలం ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా పేదలు, రైతులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రజానాయకుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారని వక్తలు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఆయన పాలన నేటికీ స్ఫూర్తిదాయకమని గుర్తుచేసుకున్నారు. ప్రజాసేవలో వైయస్ఆర్ చూపిన అంకితభావం, మానవతా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వైయస్ఆర్‌సీపీ కెనడా అడ్వైజర్ డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో, వైయస్ఆర్‌సీపీ కెనడా కన్వీనర్ వేణు చుక్కలూరు సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులుగా వైయస్ఆర్‌సీపీ కెనడా కో–కన్వీనర్ సుబ్బారావు, యూత్ వింగ్ కన్వీనర్ నూర్ కీలకంగా వ్యవహరించారు.

**వర్చువల్‌గా హాజరైన ముఖ్య అతిథులు**

కార్యక్రమానికి వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ చల్లా మధుసూదన్‌రెడ్డి, మాజీ వైయస్ఆర్‌సీపీ యూఎస్ఏ/ఎన్ఆర్ఐ కన్వీనర్, ఏపీ ప్రభుత్వ మాజీ నార్త్ అమెరికా ప్రత్యేక ప్రతినిధి పాండుగాయల రత్నాకర్, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ఎన్ఆర్ఐ వ్యవహారాలు) డాక్టర్ ప్రదీప్ చింత జూమ్ ద్వారా హాజరై ప్రసంగించారు. కెనడా కమ్యూనిటీ నాయకుడు కొండం వెంకట్‌రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొని మాట్లాడారు. వైయస్ఆర్ దూరదృష్టి, పేదలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి, ప్రజాసేవలో చూపిన అంకితభావాన్ని వక్తలు కొనియాడారు.

**వైయస్ఆర్ సేవలు చిరస్మరణీయం**

పేదలు, రైతులు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం వైయస్ఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని వైయస్ఆర్‌సీపీ కెనడా విభాగం పేర్కొంది. వైయస్ఆర్ ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల కోసం పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని తెలిపింది.

**కార్యక్రమ విజయానికి కోర్ టీమ్ కృషి**

కార్యక్రమ నిర్వహణ, వేదిక ఏర్పాట్లు, సమన్వయంలో అస్లాం, సుమంత్, యశ్వంత్ నిమ్మకాయల, గోపిరెడ్డి కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, కృష్ణ, ఆరిఫ్, డాక్టర్ నిరంజన్ చుక్కలూరు, సుబ్బారెడ్డి దుగంపూడి, శ్రీనివాస్ కొరపోరలు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమానికి కృష్ణారెడ్డి పసల, రాజగోపాల్ గుంటక, విశ్వనాథ్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, కృష్ణ ఆలంపాటి, డాక్టర్ శివరెడ్డి అడ్వైజర్ కమిటీ సభ్యులుగా విలువైన మార్గదర్శకత్వం అందించారు.

**పెద్ద సంఖ్యలో వైయస్ఆర్‌సీపీ శ్రేణులు, అభిమానులు**

మిస్సిసాగా, పరిసర ప్రాంతాల నుంచి వైయస్ఆర్‌సీపీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చురుకైన పాత్ర పోషించిన కోర్ కమిటీ సభ్యులు, ఎగ్జిక్యూషన్ టీమ్, అడ్వైజర్ కమిటీ సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర బలగాలను మోహరించాలి

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరగాలంటే ఇది తప్పనిసరి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కోరిన వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

**తాడేపల్లి: పెన్ సత్తా, సెప్టెంబర్ 06:** ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర సాయుధ పోలీసు బలగాలను (సీఏపీఎఫ్) మోహరించాలని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈ మేరకు వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాకు లేఖ రాశారు. గత ఎన్నికల్లో చోటుచేసుకున్న ఘటనలు, అధికార యంత్రాంగం దుర్వినియోగం, అధికార పార్టీకి చెందిన వ్యక్తుల జోక్యం, బెదిరింపుల నేపథ్యంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర బలగాల భద్రత అవసరమని లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. అలాగే గతంలో ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలకు సంబంధించిన ఆధారాలు, వైయస్ఆర్‌సీపీ చేసిన ఫిర్యాదులను సైతం అప్పిరెడ్డి తన లేఖకు జత చేశారు.

**ఎస్ఈసీకి రాసిన లేఖలో లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్న అంశాలు**

కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన వ్యక్తులు పోలింగ్ ప్రక్రియలో జోక్యం చేసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి అనధికారికంగా ప్రవేశించడం, పోలింగ్ ఏజెంట్లు, ఓటర్లను బెదిరించడం, పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కల్పించడం, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం వంటి ఆరోపణలు వచ్చాయి. చిన్నకొట్టపల్లి పోలింగ్ బూత్‌లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఇతర రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించి ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకున్నారు. మంత్రి సమక్షంలో వైయస్ఆర్‌సీపీ పోలింగ్ ఏజెంట్‌పై భౌతిక దాడి చేసి పోలింగ్ కేంద్రం నుంచి బయటకు పంపించారు. అలాగే 2025 ఆగస్టు 7న నాగులదిన్నెవారిపల్లె గ్రామంలో వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్, పార్టీ నేత వెలుపుల రామలింగారెడ్డిని లక్ష్యంగా చేసుకుని దాడి చేశారు. వాహనాలను ఇనుపరాడ్లు, ఇతర ఆయుధాలతో ధ్వంసం చేశారు. ఒక ఇంటికి నిప్పుపెట్టేందుకు ప్రయత్నించారు. 2025 ఆగస్టు 13న పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లోని సుమారు 15 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను బెదిరించడం, రిగ్గింగ్, పోలింగ్ ఏజెంట్లను బయటకు పంపించడం వంటి ఘటనలు జరిగాయి.

మున్సిపల్ ఎన్నికల్లోనూ అధికార పార్టీకి చెందిన వ్యక్తుల జోక్యం, బెదిరింపులు, ప్రలోభాలు, దాడులు, అధికార యంత్రాంగం దుర్వినియోగంపై ఫిర్యాదులు వచ్చాయి. తుని, పిడుగురాళ్ల, పాలకొండ మున్సిపాలిటీల్లో ఎన్నికల సమయంలో ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. తునిలో ఎన్నికల ప్రక్రియ గతంలో రెండు సార్లు వాయిదా పడింది. 2025 ఫిబ్రవరి 17న కూడా ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయి. వైయస్ఆర్‌సీపీ కౌన్సిలర్ల ఇళ్లపై దాడులు జరిగాయి. కౌన్సిలర్లను బెదిరించేందుకు కొందరు పోలీసు సిబ్బంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులతో కుమ్మక్కయ్యారు. పిడుగురాళ్లలో వైయస్ఆర్‌సీపీ కౌన్సిలర్ల ఇళ్లను కూల్చివేయడం, బెదిరింపులకు పాల్పడ్డారు. పాలకొండలో ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానానికి చెందిన ఏకైక వైయస్ఆర్‌సీపీ కౌన్సిలర్‌ను భయపెట్టి, బెదిరించడంతో ఎన్నిక వాయిదా పడింది.

కాబట్టి, ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ, వార్డు స్థాయిలో రాజకీయ పోటీ తీవ్రంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష అభ్యర్థులపై బెదిరింపులు, నామినేషన్ల దాఖలాకు అడ్డంకులు, ఓటర్లను ప్రభావితం చేయడం, పోలింగ్ ఏజెంట్లపై ఒత్తిడి, స్థానిక అధికార యంత్రాంగం దుర్వినియోగం వంటి చర్యలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. పోలింగ్ రోజున మాత్రమే కాకుండా నామినేషన్లు, నామినేషన్ల ఉపసంహరణ, ప్రచారం, ఎన్నికల సామగ్రి రవాణా, స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రత వంటి కీలక దశల్లో కూడా కేంద్ర బలగాలను అందుబాటులో ఉంచాలి. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ తగిన భద్రతా చర్యలు చేపట్టాలి.

# శ్రీరామమూర్తి, శ్రీనివాసరావు సేవలు ప్రశంసనీయం



**34 ఏళ్ల సేవలకు ఆత్మీయ వీడ్కోలు పలికిన సమాచార శాఖ అధికారులు, సిబ్బంది**

**విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 06:** సమాచార పౌర సంబంధాల శాఖ ఇంజనీరింగ్ విభాగంలో వివిధ హోదాల్లో 34 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించిన డి. శ్రీరామమూర్తి, పి. శ్రీనివాసరావు ఆదివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వారి పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, అధికారులు, సహచర సిబ్బంది ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల డీఐపీఆర్వోలు, ఇంజనీర్లు, ఇతర అధికారులు, ఇరువురి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రాంతీయ సమాచార ఇంజనీర్ సి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ డి. శ్రీరామమూర్తి, పి. శ్రీనివాసరావు ఇంజనీరింగ్ విభాగంలో వివిధ హోదాల్లో 33 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ శాఖ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారని కొనియాడారు. సుదీర్ఘకాలం శాఖకు సేవలందించిన వారి అనుభవం, సేవాభావం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

మరో ప్రాంతీయ సమాచార ఇంజనీర్ పి. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డి. శ్రీరామమూర్తి, పి. శ్రీనివాసరావు తమ సుదీర్ఘ సేవా కాలంలో సహచరులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. విధి పట్ల నిబద్ధత, బాధ్యతాయుతంగా పనిచేసే తత్వం, సేవాభావంతో శాఖలో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. వారి సేవలను ఎప్పటికీ స్మరించుకుంటామన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ప్రశాంతంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.

డి. శ్రీరామమూర్తి, పి. శ్రీనివాసరావులు ప్రాంతీయ సమాచార ఇంజనీర్, విశాఖపట్నం కార్యాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లుగా సేవలందించారు. మూడు దశాబ్దాలకు పైగా సాగిన తమ ఉద్యోగ జీవితంలో శాఖకు సంబంధించిన ఇంజనీరింగ్ కార్యకలాపాల నిర్వహణలో కీలకంగా పనిచేశారు. ఈ సందర్భంగా జోన్–1, జోన్–2 పరిధిలోని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారులు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్లు, ఇతర సిబ్బంది పదవీ విరమణ చేస్తున్న అధికారులకు శుభాకాంక్షలు తెలియ పరిచారు.

కార్యక్రమం సందర్భంగా డి. శ్రీరామమూర్తి, పి. శ్రీనివాసరావులను అధికారులు, సహచర సిబ్బంది ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. వారి 34 సంవత్సరాల సుదీర్ఘ సేవలను అభినందిస్తూ, పదవీ విరమణ అనంతర జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు.

## ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డుకు రూ.3.59 లక్షల 'చేయూత'




**విజయనగరం, పెన్ సత్తా, సెప్టెంబర్ 06**విజయనగరం జిల్లా పోలీసుశాఖలో హోంగార్డుగా సేవలందించి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన జి.కృష్ణ కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అండగా నిలిచింది. హోంగార్డు సిబ్బంది స్వచ్ఛందంగా తమ ఒక్కరోజు విధి భత్యాన్ని అందించగా, మొత్తం రూ.3,59,260 విలువైన చెక్కును జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సెప్టెంబర్ 5న జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన, అలాగే ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు సిబ్బంది ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పోలీసు సిబ్బందిలో ఐకమత్యాన్ని పెంపొందించడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామనే భరోసాను కల్పిస్తాయని తెలిపారు. హోంగార్డుల కుటుంబ సంక్షేమానికి పోలీసుశాఖ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హోంగార్డుల ఇన్‌చార్జి ఆర్ఐ ఆర్.రమేష్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకురాలు వి.లలితతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరంలో సన్‌రైజ్ పవర్ టెక్ నూతన కార్యాలయం ప్రారంభం



**ఆనందపురం పెన్ సత్తా, సెప్టెంబర్ 06** భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం గంభీరం గ్రామంలో సన్‌రైజ్ పవర్ టెక్ సంస్థ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి నెల్లిమర్ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు బడ్డుకొండ ప్రదీప్ నాయుడు పాల్గొని సంస్థ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యాలయం ద్వారా సంస్థ మరింత అభివృద్ధి సాధించాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు బడ్డుకొండ ప్రదీప్ నాయుడును ఆత్మీయంగా స్వాగతించి, కార్యక్రమానికి హాజరై ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7 నుంచి కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ



**స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో 16 వరకు దరఖాస్తుల నమోదు**

**జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

**విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 06:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కొత్త పెన్షన్ల మంజూరుకు అర్హులైన వారి నుంచి సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు, ఈ–కేవైసీ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు నిర్దేశిత దరఖాస్తు ఫారాన్ని సంబంధిత స్వర్ణ గ్రామం/స్వర్ణ వార్డు కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తుతో ఆధార్, రైస్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పాటు సంబంధిత కేటగిరీ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలని కలెక్టర్ సూచించారు.

దరఖాస్తులపై ప్రాథమిక పరిశీలన, ఈ–కేవైసీ, అర్హత పరిశీలన, క్షేత్రస్థాయి భౌతిక తనిఖీ అనంతరం సంబంధిత అధికారులు సిఫార్సు చేస్తారు. తుది పెన్షన్ మంజూరు ప్రభుత్వ అనుమతి, బడ్జెట్ లభ్యతకు లోబడి ఉంటుందన్నారు. పెన్షన్ మంజూరైన నెల నుంచే చెల్లింపు ప్రారంభమవుతుందని చెప్పారు. అర్హులైన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రజల సౌకర్యార్థం ప్రకటనతో పాటు దరఖాస్తు నమూనాను జత చేస్తున్నట్లు ప్రకటించారు.

## రూ.9 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఎండాడ, పెన్ సత్తా, సెప్టెంబర్ 06** జీవీఎంసీ 8 వ వార్డులో రూ.9 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ
మౌలిక సదుపాయాల కల్పనకు మధురవాడ జోన్ లో రూ. 1,375 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. 22 వేల ఇళ్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ల కోసం రూ. 650 కోట్లతో ప్రతిపాదించిన ప్రాజెక్టు.. అలాగే 25 వేల ఇళ్లకు నిరంతరం తాగునీటి సరఫరా కోసం రూ. 725 కోట్లతో చేపట్టనున్న రెండు ప్రాజెక్టులు 2028 నాటికి అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఇంకో రెండేళ్లలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఎండాడ హైవే నుంచి బీచ్ రోడ్డు వరకు రూ. 4.30 కోట్లతో రోడ్డు విస్తరిస్తున్నామని, అలాగే బ్యూటిఫికేషన్ కోసం మరో రూ. 1.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గీతం 100 అడుగుల రోడ్డు నుంచి టి.ఎస్.ఆర్. వేదిక మీదుగా శ్రీరామ్ ప్రాపర్టీస్ వరకు రూ. 1.50 కోట్లతో రోడ్డు అభివృద్ధి చేస్తున్నామన్నారు. వివిధ ప్రాంతాల్లో సీసీ డ్రెయిన్లు, కల్వర్టులు, మోడ్రన్ టాయ్ లెట్ల కోసం రూ.కోటి 12 లక్షలు కేటాయించామని చెప్పారు. వెండార్ జోన్, చంద్రంపాలెం బ్రిడ్జి పనుల ఆలస్యంపై అధికారులపై గంటా ఆగ్రహం వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టుపల్లి సన్యాసిరావు, శాఖారి శ్రీనివాస్, లొడగల అప్పారావు, చెట్టిపల్లి గోపీ, దొరబాబు, మొల్లి లక్ష్మణరావు, పోతిన శివ, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.ద

## దివ్యాంగుల చైతన్యంతో విశ్వ సౌభాగ్యం

- వారి సాధికారతే సమాజ అభివృద్ధికి బాట
- రాష్ట్రవ్యాప్తంగా సాధికారత--సమానత్వ నిర్ధారణ యాత్ర ఘనంగా ప్రారంభము



**డాబాగార్డెన్స్, విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 06** దివ్యాంగుల్లో చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం ద్వారా విశ్వ సౌభాగ్యాన్ని సాధించవచ్చని దివ్యాంగుల సాధికారత--సమానత్వ నిర్ధారణ యాత్ర చీఫ్ కోఆర్డినేటర్ అతుల్ (మౌంట్ అబూ) అన్నారు. ఆదివారం డాబాగార్డెన్స్‌లోని వైజాగ్ జర్నలిస్ట్స్ ఫోరం ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర దివ్యాంగుల జనసేవ ప్రచార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అతుల్ మాట్లాడుతూ విజయనగరంలో ప్రారంభమైన సాధికారత--సమానత్వ నిర్ధారణ యాత్ర రాష్ట్రంలోని ప్రముఖ జిల్లాలు, నగరాల మీదుగా విజయవాడకు చేరుకుంటుందని తెలిపారు. సెప్టెంబర్ 19న ఈ యాత్ర ముగుస్తుందని వెల్లడించారు. యాత్రలో భాగంగా దివ్యాంగుల సంక్షేమం, సాధికారతపై అవగాహన కల్పించడంతో పాటు వారికి ప్రోత్సాహం అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ, అవసరమైన సామగ్రిని అందజేస్తున్నామని చెప్పారు.

దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. కవిత మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం, సాధికారత కోసం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు.

బ్రహ్మకుమారి బి కే రామేశ్వరి మాట్లాడుతూ శారీరక పరిమితులు ఉన్నప్పటికీ దివ్యాంగులు నిరుత్సాహానికి లోనుకాకుండా సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీపడుతూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. బ్రహ్మకుమారులు మణి, సత్యవతి మాట్లాడుతూ దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ శరీర పరిమితులు తమ సంకల్పానికి అడ్డుకావని దివ్యాంగులు ప్రపంచానికి చాటిచెబుతున్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది దివ్యాంగులు క్రీడలు, సాంస్కృతిక, విజ్ఞాన రంగాల్లో అపారమైన ప్రతిభను ప్రదర్శిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. దివ్యాంగుల ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించేందుకు సమాజం మరింత బాధ్యతతో ముందుకు రావాలని కోరారు.

హిమాచల్‌ప్రదేశ్ నుంచి వచ్చిన బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి సంజీవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దివ్యాంగులను ప్రోత్సహించేందుకు 2019 జనవరి 4న కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆర్. నాగరాజు పట్నాయక్, లెబెన్ షిల్ఫీ నిర్వాహకురాలు గుమ్మలూరి లక్ష్మి, సంఘమిత్ర సేవా సంస్థ నిర్వాహకుడు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం లెబెన్ షిల్ఫీకి చెందిన దివ్యాంగులు ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఇదే వార్తను కావాలంటే ఆంధ్రప్రభ మెయిన్‌లో ప్రచురించేందుకు మరింత సంక్షిప్తంగా, 2--3 కాలమ్ వార్తా పరిమాణంలో కూడా తయారు చేయగలను.

## శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం.

**సింహాచలం దేవస్థానంలో ముగ్గురు వేదపారాయణదారులకు నియామక ఉత్తర్వులు**



**సింహాచలం, పెన్ సత్తా, సెప్టెంబర్ 06**శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం, సింహాచలంలో వేదపారాయణ సేవలను మరింత పటిష్టంగా నిర్వహించే దిశగా ముగ్గురు వేదపారాయణదారుల నియామకానికి సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ అనుమతులు, వేదపండితుల కమిటీ నిర్వహించిన మౌఖిక పరీక్షలో అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా కృష్ణయజుర్వేద పారాయణదారు గ్రేడ్--3గా శ్రీ విష్ణుబట్ల షణ్ముఖ వెంకట నారాయణ, శ్రీ వి.వి. సుబ్రహ్మణ్య ఘనపాటి ఎంపికయ్యారు. అదేవిధంగా ఆదర్వణ వేదపారాయణదారు గ్రేడ్--3గా శ్రీ రావూరి విజయ్ కుమార్ శర్మ ఎంపికయ్యారు.

ఈ మేరకు నియామక ఉత్తర్వులను నేడు శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు సంబంధిత అభ్యర్థులకు అందజేశారు.

దేవస్థానంలో వేదపారాయణ, ఆగమ సంప్రదాయాలకు అనుగుణంగా ధార్మిక కార్యక్రమాలను మరింత శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు ఈ నియామకాలు దోహదపడతాయని ఈఓ తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు రైళ్లలో ఆకస్మిక తనిఖీలు



**విజయనగరం, పెన్ సత్తా, సెప్టెంబర్ 06**గంజాయి అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో స్థానిక పోలీసులు, ఈగల్, జీఆర్‌పీ పోలీసులు సంయుక్తంగా రైలులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భవానిపట్నం నుంచి విశాఖపట్నం వెళ్తున్న 58503 నంబర్ ప్యాసింజర్ రైలులో గజపతినగరం నుంచి విజయనగరం వరకు అన్ని బోగీల్లో ప్రయాణికుల బ్యాగులు, సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు.

తనిఖీల్లో ఎలాంటి గంజాయి లేదా నిషేధిత పదార్థాలు లభించలేదని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. గంజాయి లేదా మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1972 లేదా 100, 112కు తెలియజేయాలని ప్రజలను కోరారు.

తనిఖీల్లో గజపతినగరం సీఐ ఎస్. సన్యాసి నాయుడు, ఎస్ఐ కిరణ్ కుమార్, ఆంధ్ర ఎస్ఐ సీతారాం, బుర్జవలస ఎస్ఐ ప్రయోగమూర్తితో పాటు పోలీసు, ఈగల్, జీఆర్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.

## తవ్వకాలతో దెబ్బతిన్న ప్రధాన పైప్‌లైన్.. భీమిలిలో తాత్కాలికంగా నీటి సరఫరాకు అంతరాయం

**భీమిలి, పెన్ సత్తా, సెప్టెంబర్ 06**సామయవలస నుంచి వెంకటేశ్వరమెట్ట ట్యాంకుకు నీటిని సరఫరా చేసే 350 మి.మీ. జీఆర్‌పీ ప్రధాన పంపింగ్ పైప్‌లైన్ గుర్తుతెలియని వ్యక్తులు వ్యక్తిగత పనుల నిమిత్తం చేపట్టిన తవ్వకాల కారణంగా దెబ్బతింది.దీంతో భీమునిపట్నం జోన్ పరిధిలోని 1, 2, 3 వార్డుల్లో తాత్కాలికంగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పైప్‌లైన్‌కు అత్యవసర ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపడుతున్నట్లు జీవీఎంసీ అధికారులు తెలిపారు.

మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు అవసరమైన ప్రాంతాలకు 5 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని జీవీఎంసీ భీమునిపట్నం జోన్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మేయర్ రేసులో వాసుపల్లి....జగన్ వ్యూహం ?

**హైదరాబాద్ :** విశాఖ మేయర్ సీటు మీద వైసీపీ కూడా ఫుల్ ఫోకస్ పెట్టేసింది. 2021లో గెలిచిన ఆ పార్టీ జనరల్ సీటులో బీసీ మేయర్ ని మహిళను అనూహ్యంగా తెచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. తమ పార్టీ బీసీలకు పెద్ద పీట వేస్తుందని అలా చెప్పుకుంది. ఇపుడు మరోసారి బీసీల వైపే వైసీపీ చూపు ఉందని అంటున్నారు. అదే విధంగా స్థానిక అభ్యర్థికి ఛాన్స్ ఇవ్వడం ద్వారా దానిని కూడా ఎన్నికల అస్త్రంగా మార్చుకోవాలని చూస్తోంది. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే విశాఖ దక్షిణ నియోజక వర్గానికి చెందిన వాసుపల్లి గణేష్ కుమార్ పేరు అయితే వైసీపీలో చురుకుగా పరిశీలిస్తున్నారు అని అంటున్నారు. ఆయన 20014, 2019లలో రెండు సార్లు దక్షిణం నుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. టీడీపీ విశాఖ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. నగర రాజకీయాల మీద ఆయనకు పట్టు ఉంది అని అంటారు.



**ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలతో :**

విశాఖలో వైసీపీకి ఉన్న బలమైన నేతగా వాసుపల్లి పేరు వినిపిస్తుంది. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళనలు చేయడమే కాదు సొంతంగా నియోజకవర్గం సమస్యల మీద ఆయన గట్టిగా పోరాడుతారు. ప్రజలతో అను నిత్యం సంబంధాలను కొనసాగిస్తూ ఉంటారు. దాంతో పాటు అంగబలం అర్థబలం కూడా ఉండడంతో ఆయన పేరుని సీరియస్ గానే పరిశీలిస్తున్నారు అని అంటున్నారు. నిజానికి మరో మాజీ ఎమ్మెల్యే కూడా మేయర్ అభ్యర్థిగా పోటీ చేయడానికి చూస్తున్నారు అని ప్రచారంలో ఉంది. ఆయన వెలమ సామాజిక వర్గానికి చెందిన బీసీ నేత తైనాల విజయకుమార్. ఆయన కార్పోరేటర్ గా ఉంటూ అనూహ్యంగా 2009లో విశాఖ ఉత్తరం నుంచి ఎమ్మెల్యే అయిపోయారు. ఇపుడు ఆయన చూపు మళ్ళీ కార్పోరేషన్ రాజకీయాల మీద పడింది అని అంటున్నారు. జీవీఎంసీలో పట్టు ఉందని సొంత సామాజిక వర్గం సహకారం ఉందని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మద్దతు కూడా ఆయనకు ఉందని చెప్పుకుంటున్నారు.

**ఫైర్ బ్రాండ్ లీడర్ గా :**

అయితే ఈ ఇద్దరిలో అధినాయకత్వం మొగ్గు వాసుపల్లి వైపే ఎక్కువగా ఉందని అంటున్నారు. ఆయన దక్షిణ నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి గా ఉన్నారు. ఫైర్ బ్రాండ్ లీడర్ అని చెబుతారు. కూటమి మీద ధీటుగా విమర్శలు చేస్తారు అని పేరు. దాంతో పాటు ఆయన కూడా పోటీ చేస్తాను అని ఇప్పటికే ప్రకటించేసారు. తమ నాయకుడు జగన్ కనుక పోటీకి సిద్ధం కావాలని కోరితే తాను మేయర్ గా బరిలో ఉంటాను అని అన్నారు. విశాఖ అభివృద్ధికి సంబంధించి తనకు అజెండా ఉందని కూడా వాసుపల్లి అంటున్నారు.

**పక్కా ప్లాన్ తోనే :**

వాసుపల్లిని బరిలోకి దించాలన్నది వైసీపీ పక్కా ప్లాన్ తోనే చేస్తోంది అని అంటున్నారు. కూటమి నుంచి ఓసీకి ఇస్తే నాన్ లోకల్ కి ఇస్తే అది వైసీపీకి ప్లస్ అవుతుందని అదే జనంలో పెట్టి ప్రచారం చేయవచ్చు అన్నది కూడా వ్యూహంగా ఉంది అంటున్నారు. కూటమిలో టీడీపీ పోటీ చేస్తుందని అంటున్నారు. ఓసీల నుంచే ఎక్కువ పోటీ ఉంది. దాంతో పాటు విశాఖలో స్థిరపడిన వారు కూడా పోటీకి ఉత్సాహం చూపిస్తున్నారు. దాంతో వారికే కనుక టికెట్ ఇస్తే వైసీపీ వలస నేతలు అని ప్రచారం చేయడానికి రెడీగా ఉంది అని అంటున్నారు. అందుకే వైసీపీ తన చేతిలో బీసీ కార్డుతో పాటు లోకల్ కార్డు కూడా ఉంచుకుందని చెబుతున్నారు. మేయర్ ఎన్నికలు అంటే డబ్బుతో ఖర్చు కాబట్టి వాసుపల్లి ఉత్సాహంగా ఉన్నారు కాబట్టి ఆయనకే వైసీపీ టికెట్ ఇచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని అంటున్నారు.

# జగన్ స్థానిక ప్రచారం ?

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలను వైసీపీ ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా 2024 ఎన్నికల కంటే పెరిగిన తమ బలాన్ని చాటాలని అనుకుంటోంది. అంతే కాదు కూటమి రెండేళ్లకు పైగా సాగిన పాలనలో ప్రజా వ్యతిరేకత గణనీయంగా ఉందని వైసీపీ నమ్ముతోంది. దాంతో తమ పార్టీకి అనూహ్యమైన ఫలితాలు వస్తాయని కూడా ధీమా వ్యక్తం చేస్తోంది. అందుకే జగన్ కూడా మొత్తం 175 అసెంబ్లీ ఇంచార్జిలకు గట్టిగానే చెబుతున్నారు. ఎక్కడా ఏకగ్రీవాలు వద్దు అని కూడా స్పష్టం చేస్తున్నారు. వాతావరణం అనుకూలంగా ఉందని కూడా వారికి తెలియజేస్తూ సరైన వ్యూహాలతో అంతా కలిసి సమిష్టిగా పోరాడితే వైసీపీకి మంచి ఫలితాలు వస్తాయని కూడా అంటున్నారు.



**సీట్ల సర్దుబాటు మీదనే :**

కూటమిలో మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు అనుకున్నంత ఈజీ కాదని వైసీపీ భావిస్తోంది. అంతే కాకుండా లోకల్ బాడీ ఎన్నికలు కాబట్టి దిగువ స్థాయిలో నాయకులు తమకు బలం ఉందనుకుంటే పార్టీని పక్కన పెట్టి మరీ రెబెల్స్ గా పోటీ చేయవచ్చు అని అంటున్నారు. అలా కూటమిలో పార్టీలకు పనిచేయాలని పై స్థాయిలో ఎంత చెప్పినా దిగువకు వచ్చేసరికి అది అనుకున్నంతగా వర్కౌట్ కాకపోవచ్చు అని అంటున్నారు. మిత్రులకు ఎక్కువ సీట్లు ఇస్తే ఓట్ల బదిలీ జరగకపోగా రెబెల్స్ పెరుగుతారని అలాగని తక్కువ సీట్లే కూటమి ఐక్యంగా పోటీకి అవరోధంగా మారుతుందని కూడా వైసీపీలో చర్చ సాగుతోంది. ఏ విధంగా చూసినా 2024లో జరిగినంత కట్టుగా ఈసారి మూడు పార్టీల మధ్య ఓట్ల బదిలీ కానీ పోటీ కానీ జరిగే వీలు లేదన్నది వైసీపీ అంచనాగా ఉంది. దాంతో తమకు ఇక్కడే అడ్వాంటేజ్ ఉంటుందని కూడా లెక్క వేసుకుంటోంది.


**జగన్ దిగితేనే :**

అయితే వైసీపీకి ఎన్ని అంచనాలు ఉన్నా ఎంతలా క్యాడర్ ని లీడర్ ని యాక్టివ్ చేసి రంగంలోకి దించినా జగన్ కూడా కీలక సమయంలో జనంలోకి రాకపోతే పార్టీకి అది ఇబ్బందిగా మారుతుందని అంటున్నారు. ఎందుకంటే మేయర్ జెడ్పీలు అన్నవి కీలకంగా ఉంటాయి. జిల్లా నగరాలలో ముఖ్య కేంద్రాల రాజకీయాలను ఇవి ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఇక్కడ ఎంతో కొంత సానుకూలత వైసీపీకి రావాలీ అంటే జగన్ ముఖ్యమైన చోట్ల అయినా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే బాగుంటుంది అన్న భావన అయితే పార్టీలో ఉంది. జగన్ మొత్తానికి మొత్తం తిరగకపోయినా కీలక జిల్లాలలో ముఖ్యమైన రీజియన్లలో సభలు పెడితే కనుక వైసీపీ విజయావకాశాలను విశేషంగా ప్రభావం చేస్తుందని విశ్లేషిస్తున్నారు.

**నిజంగా వస్తారా :**

అయితే జగన్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి నిజంగా వస్తారా అన్నది అయితే తెలియదనే అంటున్నారు. జగన్ 2021 ఎన్నికల్లో కూడా లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రచారం చేయలేదు, అయితే అప్పట్లో పార్టీ అధికారంలో ఉంది అన్ని బలాలూ అనుకూలించాయని అంటున్నారు. ఇపుడు అలా కాదని వైసీపీకి ఈ ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి అని కూడా చెబుతున్నారు. అందువల్ల జగన్ వస్తేనే బాగుంటుంది అన్నది పార్టీలో నేతల మాటగా ఉంది అని ప్రచారం సాగుతోంది. రెండేళ్ళకు పైగా సాగిన కూటమి పాలన మీద జగన్ చేసే విమర్శలు ఆయన ప్రసంగాలు అయితే జనంలోకి బాగా వెళ్తాయని అంటున్నారు. అలా వైసీపీకి అనుకూలత ఏర్పడుతుందని భావిస్తున్నారు. మరి జగన్ ప్రచారానికి వస్తారా రారా అన్నది అపుడే తేలుతుందని అంటున్నారు.

# కూటమిలో పవన్ కృష్ణ సారథ్యం.. అక్కడ కీ రోల్...!




**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలను ఉమ్మడిగా ముందుకు తీసుకురావడంలోను, భారీ విజయం దక్కించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలోనూ కీలక పాత్ర పోషించిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అత్యంత కీలక పాత్ర పోషించనున్నారన్నది కూటమిలో జరుగుతున్న చర్చ. గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన 100% విజయభేరి ఇచ్చిన ఉత్సాహంతో, కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. స్థానిక సమరంలో పవన్ కళ్యాణ్ కీలకం కావడానికి ప్రధాన కారణాలు చాలానే ఉన్నాయి. స్థానిక ఎన్నికలకు ఆయువు పట్టు వంటి.. గ్రామీణ అభివృద్ధి - పంచాయతీ రాజ్ పోర్ట్‌ఫోలియోపై ఆయన ప్రధానంగా దృష్టి పెట్టారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా ఉన్నారు. ఉపాధి హామీ నిధుల విడుదల, గ్రామాల్లో పనుల నిర్వహణ, ఇటీవల నిర్వహించిన చారిత్రాత్మక గ్రామ సభలు ఆయనకు గ్రామీణ ఓటర్లలో, ముఖ్యంగా తటస్థులలో భారీ క్రేజ్‌ను తెచ్చిపెట్టాయి. కూటమి సమన్వయం విషయానికి వస్తే.. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమిగా ఈ ఎన్నికల్లోనూ కలిసి పోటీ చేసే అవకాశం ఉంది. సీట్ల సర్దుబాటు, క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య సమన్వయం కుదర్చడంలో పవన్ కళ్యాణ్ నిర్ణయాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మహిళలు, యువత మద్దతును కూడ గట్టడంలోనూ కీలక రోల్ పోషిస్తున్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలుపై దృష్టి పెట్టడం, పవన్ కళ్యాణ్ క్లీన్ పాలిటిక్స్ ఇమేజ్ మహిళా, యువ ఓటర్లను జనసేన వైపు ఆకర్షిస్తున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న మొదటి స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో, క్షేత్రస్థాయిలో పట్టు నిలుపుకోవడానికి పవన్ కళ్యాణ్ వ్యూహాలు ఇటు జనసేన పార్టీకి అటు కూటమికి దిక్సూచిలా మారనున్నాయి. మొత్తంగా గత సార్వత్రిక ఎన్నికల సమయంలో అనుకూలంగా మారిన ఆయన వ్యూహాలు ఇప్పుడు కూడా సానుకూలంగానే మారనున్నాయని అంటున్నారు. ఈ పరిణామం కూటమికి మరింత బలం చేకూరుస్తుందని అంటున్నారు.


# పవన్ రెడీ అంటే.. దూకుడే!



జనసేన అధినేత పవన్‌కల్యాణ్ -రెడీ- అంటే చాలు.. రంగంలోకి దిగేందుకు భారీ సంఖ్యలో నాయకులు కాచుకుని కూర్చున్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు..నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లాల వరకు అన్ని కమిటీలను ఇటీవల పార్టీ అధినేత రద్దు చేసిన విషయం తెలిసిందే. వీటిలో కీలక నాయకులు, మేధావులు, పార్టీ అధికార ప్రతినిధులు కూడా ఉన్నారు. అయితే.. కొత్తగా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారే కానీ.. ఇప్పటి వరకు ఆ దిశగా పార్టీ చర్యలు తీసుకోలేదు.దీంతో పదవుల కోసం ఎదురు చూస్తున్నజనసేన నాయకులు.. పవన్ కల్యాణ్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు రానున్నాయి. ఈ నేపథ్యంలో కమిటీల ఏర్పాటు పార్టీకి, ముఖ్యంగా పవన్‌కల్యాణ్ రాజకీయ వ్యూహాలకు కూడా అత్యంత అవసరంగా మారింది. అయితే.. గతంలో తాను ఏర్పాటు చేసిన కమిటీల్లోని నాయకులు దారి తప్పుతున్నారని.. పార్టీపరంగానేకాకుండా.. కీలకమైన కూటమికే ఇబ్బందులు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని భావించిన పవన్ .. వాటిని ఒక్క నిర్ణయంతో రద్దు చేశారు.కానీ, ఎక్కువ కాలం వేచి చూసేందుకు.. కమిటీలు లేకుండా పార్టీని నిలబెట్టేందుకు అవకాశం తక్కువగానే ఉంది. స్థానికంగా జరిగే ఎన్నికల్లో నాయకుల ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అలాంటి నాయకులు ఇప్పుడు కమిటీలను రద్దు చేయడంతో సుప్తచేతనావస్థలో ఉన్నారన్నది పార్టీకిఅందుతున్న నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామ, పట్టణస్థాయి కమిటీల్లో చైతన్యం నింపాల్సిన అవసరం ఉందన్నది వాస్తవం. ఇవి స్థానికెన్నికలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి.వీటిని ఏర్పాటు చేయడం ద్వారా.. పార్టీపరంగా పుంజుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే.. పార్టీ సిద్ధాంతాల కు..కమిటీ నాయకులకు ముడిపెడుతున్న పవన్.. ఈ విషయంలో తగ్గేదేలేదని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా కూటమిగా ముందుకు సాగాలన్నదే పవన్ లక్ష్యంగా ఉంది. ఈ దిశగానే కమిటీలను ఏర్పాటు చేయాలని తలపోస్తు న్నారు. కానీ, ఎప్పటికి ఏర్పాటు చేస్తారు? అనేదిప్రశ్న. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 300 మందికిపైగా నాయకులు, క్షేత్రస్థాయి కేడర్‌ఈ కమిటీల ఏర్పాటు కోసం నిరీక్షిస్తున్నారు. పవన్ సై అంటే.. సై సై అంటూ.. రంగంలోకి దిగాలని భావిస్తున్నారు. మరి పవన్ కల్యాణ్ ఎప్పుడు నిర్ణయిస్తారు? అనేది చూడాలి.

# అడగడానికి ఏం లేదు.. చంద్రబాబు చేసేశారు!

ఇదేదో సినిమా డైలాగు కాదు. నిజమే!. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు



సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పలు కీలక సమస్యలకు సీఎం చంద్రబాబు పరిష్కారం చూపించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే-రివిజన్ కమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న 4 డీఏల్లో 2 డీఏల విడుదలకు అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు.గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందుల ను సీఎం వారికి వివరించారు. రాష్ట్ర ఆదాయ-వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందు ఉంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. అలాగే 1-7-2024, 1-1-2025లకు చెందిన రెండు డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు.

**సంక్రాతి పండగే!**

ఈ రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించనున్నారు. ఇక 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి ఇచ్చేందుకు నిర్ణయించారు. దీనిలో భాగంగా 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింప చేయనున్నారు. ఇక ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్ చేస్తూ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు చెల్లింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఏటా రూ.2,880 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు కానుంది. అయినప్పటికీ.. చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. దీంతో ఆయన చెప్పడానికి ఏమీ లేకుండా.. ఉద్యోగులు అడగానికి కూడా లేకుండా చేసేసినట్టు అయింది.

# కుప్పకూలిన హాస్టల్ భవనం

దేశ రాజధానిలో ఘోర విషాదం జరిగింది. దిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలోని సత్య నికేతన్‌లో ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఇందులో బాలుర పీజీ వసతి గృహం నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. భవన శిథిలాల కింద పలువురు విదార్థులు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకున్నారు, ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, బేస్‌మెంట్‌తో పాటు ఐదు అంతస్తులు ఉన్న ఈ భవనం సుమారు 50 ఏళ్ల క్రితం నాటిది. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు, నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో ఒక్కసారిగా భవనం కుప్పకూలింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో బేస్‌మెంట్‌లో నీరు చేరి పునాది బలహీనపడటంతోనే భవనం కూలిపోయి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. భవనం కూలిన వెంటనే దిల్లీ పోలీసులు, ఎన్‌డీఆర్ఎఫ్, దిల్లీ ఫైర్ సర్వీస్, డీడీఎంఏ బృందాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. అగ్నిమాపక వాహనాలు, క్యాట్స్ అంబులెన్సులను రంగంలోకి దించారు.

రెస్క్యూ బృందాలు శిథిలాలను తొలగిస్తూ బాధితుల కోసం గాలింపు చేపట్టాయి. ఇప్పటివరకు 8 మందిని బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు ఆస్పత్రికి తరలించే సమయానికే మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. రెస్క్యూ చర్యల్లో గాయపడిన ఓ సిబ్బందికి చికిత్స అందించి డిశ్చార్జి చేశారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు.



### విద్యార్థులతో నిండే ప్రాంతం

సత్య నికేతన్ ప్రాంతంలో ఇరుకైన వీధుల వెంట అనేక పీజీ వసతులు, హోటళ్లు, తినుబండారాల దుకాణాలు ఉన్నాయి. దిల్లీ యూనివర్సిటీకి చెందిన పలు కళాశాలలు సమీపంలోనే ఉండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ నివసిస్తుంటారు. స్థానిక దిల్లీ పోలీసు సిబ్బంది రాజెన్ ఛెత్రి తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన భవనంలో సుమారు 15 గదులు ఉండేవి. ఒక్కో గదిలో ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు ఉండేవారు. కేరళ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఇక్కడ ఉండేవారని తెలిపారు. మోతీలాల్ నెహ్రూ కాలేజ్, ఆత్మారామ్ సనాతన్ ధర్మ కాలేజ్, శ్రీ వెంకటేశ్వర కాలేజీల్లో చదివే విద్యార్థులు ఈ పీజీలో ఉండేవారని, ఒక్కో బెడ్‌కు సుమారు రూ.12 వేల వరకు అద్దె చెల్లించేవారని చెప్పారు.

### ఘటనాస్థలికి సీఎం, ఎల్‌జీ

ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, లెఫ్టినెంట్ గవర్నర్ తారన్‌జీత్ సింగ్ సంధు, పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఎంపీ బాన్సురీ స్వరాజ్ ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పక్కనే ఉన్న భవనాన్ని ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. దిల్లీ సీఎంతో పాటు పోలీస్ కమిషనర్, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ జనరల్‌తో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నారని, వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. అంతేకాకుండా తన గోవా పర్యటనను కూడా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.

### భవన యజమాని కోసం గాలింపు

'హాస్టల్ దేజ్' పేరుతో ఈ భవనంలో పీజీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భవనం యజమాని గురుగ్రామ్‌లో ఉంటున్నట్లు వెల్లడించారు. ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. భవనం యజమాని ఆచూకీ కోసం ఏడు నుంచి ఎనిమిది ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. నిర్మాణ నాణ్యత, భవనం నిర్వహణ, బేస్‌మెంట్‌లో జరుగుతున్న పనులు తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

### స్పందించిన కాంగ్రెస్

ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గాయపడిన వారికి తక్షణమే చికిత్స అందేలా చూడాలని కోరారు. ఈ కష్ట సమయంలో బాధితులకు, వారి కుటుంబాలకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. కళాశాలలు, విశ్వవిద్యాయాల్లో మంచి హాస్టళ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇలాంటి పరిస్థితుల్లో నివసించాల్సి వస్తోందని అన్నారు. ప్రతివిద్యార్థి ప్రాణం అమూల్యమైనది, రక్షణ కల్పించాలని ఎక్స్?లో పోస్ట్ చేశారు.

# పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకరమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని వెల్లడించారు. గోవా పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌తో అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, నక్సలిజాన్ని దేశం నుంచి ఏ విధంగా నిర్మూలించామో, అదే రీతిలో మత్తుపదార్థాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతామని ధీమా వ్యక్తం చేశారు. "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం. 2014 కంటే ముందు, నార్కోటిక్స్ (మాదక ద్రవ్యాల)పై పోరాటం చాలా వరకు చిన్న చిన్న విభాగాలుగు, ఒంటరిగానే సాగింది. అప్పట్లో ఏజెన్సీలు చిన్న చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవి. కానీ మా ప్రభుత్వం ఈ పోరాటాన్ని జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకుంది" అని అమిత్ షా అన్నారు. 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారతే మా లక్ష్యం. అందుకే డ్రగ్స్ అక్రమ రవాణా, నిధుల సమీకరణ నుంచి పునరావాసం వరకు మొత్తం మాదక ద్రవ్యాల నెట్?వర్క్?ను నిర్మూలించడానికి కేంద్రం ఒక పక్కా వ్యూహాన్ని అవలంబిస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌లను (ఏఎన్‌టీఎఫ్) ఏర్పాటు చేశాం. స్థానిక పోలీసులను జాతీయ వ్యూహంతో అనుసంధానించాం. అంతేకాదు మాదక ద్రవ్యాల నియంత్రణ బ్యూరో కేడర్?ను పునర్వ్యవస్థీకరించి, దాని



సిబ్బందిని, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం ద్వారా బలోపేతం చేశామని అమిత్?షా చెప్పారు. "మా ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిరోధక ప్రచారం చేస్తుంది. అవగాహన, చికిత్స, కౌన్సిలింగ్, పునరావాసం, జీవనోపాధి అవకాశాలను అనుసంధానిస్తాం. అంతేకాదు డ్రగ్స్?కు బానిసలైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడానికి 1933 మానస్ హెల్ప్?లైన్?ను ప్రవేశపెట్టాం. ఈ రాజకీయ సంకల్పం, సమన్వయంతో కూడిన చర్యలతో 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్?ను సాధించడమే లక్ష్యంగా మోదీ సర్కార్ పనిచేస్తోంది" అని అమిత్? షా స్పష్టం చేశారు.

### మా పాలనలో కశ్మీర్ ప్రశాంతం!

ప్రధాని మోదీ హయాంలో జమ్మూకశ్మీర్ ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని అమిత్ షా అన్నారు. అందుకే ఇప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి సాధిస్తూ, ప్రగతి పథంలో పయనిస్తోందని అన్నారు. ఆర్టికల్? 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాద భావనలు తగ్గాయని ఆయన అన్నారు. దేశ అంతర్గత భద్రతను మరింత మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

### నక్సలిజం ఇప్పుడు గతమైపోయింది!

ఐదు దశాబ్దాలుగా దేశాన్ని పీడించిన నక్సలిజం ఇప్పుడు గతంగా మారిపోయిందని అమిత్? షా అన్నారు. "తిరుపతి నుంచి పశుపతినాథ్ వరకు 'రెడ్ (మావోయిస్టు) కారిడార్?' నిర్మించాలని కలలు కన్నవారు, నేడు ఆయుధాలు వీడి ప్రధాన స్రవంతిలో చేరారు. ఈశాన్య రాష్ట్రాలు కూడా ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నాయి. అక్కడ 11వేల మందికి పైగా యువకులు ఆయుధాలు విడిచిపెట్టారు. మేము కస్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. మాదక ద్రవ్యాల ముప్పును కూడా అదే పద్ధతిలో ఎదుర్కొంటాం" అని అమిత్ షా స్పష్టం చేశారు.

### పరారీలో ఉన్న నేరస్తులను వెనక్కి రప్పిస్తాం!

2029 మార్చి నాటికి 100 జాతీయ, అంతర్జాతీయ నెట్?వర్క్?లను ధ్వంసం చేయడం, 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడమే కేంద్రం లక్ష్యమని అమిత్ షా చెప్పారు. మార్చి 2029 నాటికి 100 జాతీయ మరియు అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం మరియు 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడం కేంద్రం లక్ష్యమని షా చెప్పారు. విదేశాల్లో దాక్కున్న, పరారీలో ఉన్న నేరస్తులను తిరిగి తీసుకురావడం కోసం తమ ప్రభుత్వం మిషన్?-మోడ్ విధానంతో ముందుకు వెళ్తోందని అన్నారు. 2019 జులై నుంచి 2026 జులై మధ్య కాలంతో 36 దేశాల నుంచి 274 మంది మోస్ట్ వాంటెడ్? నేరస్థులను భారతదేశానికి తిరిగి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.

# ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్దాఖ్

వివిధ దేశాలు, ఖండాల విస్తీర్ణాన్ని మరింత కచ్చితంగా తెలిపేలా ఐక్యరాజ్యసమితి ఆమోదించిన ప్రపంచ పటానికి సంబంధించి భారత్ కీలక స్పష్టీకరణ ఇచ్చింది. సరికొత్త ప్రపంచ పటంలో కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్?లను భారత అధికారిక మ్యాప్ ప్రకారమే చూపించాలని స్పష్టం చేసింది. దేశ భూభాగాన్ని తప్పుగా లేదా తప్పుదోవ పట్టించేలా చిత్రీకరిస్తే దాన్ని అంగీకరించబోమని విదేశాంగ శాఖ తేల్చిచెప్పింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'జమ్మూకశ్మీర్, లద్దాఖ్ సహా భారత సార్వభౌమ భూభాగాన్ని దేశ అధికార పటం ప్రకారమే చూపాల్సి ఉంటుంది. భారత భూభాగాన్ని తప్పుగా లేదా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చిత్రీకరించడం తమకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. భారత సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై దేశ వైఖరి స్పష్టమైనది, స్థిరమైనది. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది కాదు. ఖండాల భూభాగాలను వాటి సాపేక్ష పరిమాణాలకు అనుగుణంగా చూపించే ఈక్వల్-ఏరియా మ్యాప్ ప్రొజెక్షన్లను ప్రోత్సహించాలన్న ప్రాథమిక సూత్రానికే మద్దతు ఇచ్చాం. అంతేకానీ ఏదైనా ఒక నిర్దిష్ట ప్రపంచ పటం, ప్రొజెక్షన్ లేదా దేశాల సరిహద్దుల చిత్రణను ఆమోదించినట్లు కాదు. ఈ తీర్మానం ఏదైనా నిర్దిష్ట ప్రపంచ పటాన్ని అధికారికంగా స్వీకరించడం లేదా దానికి ధ్రువీకరణ ఇవ్వడం లేదు. అంతర్జాతీయ సరిహద్దులు, వివాదాస్పద ప్రాంతాలు, ప్రాంతాల పేర్లు వంటి రాజకీయ కార్టోగ్రఫీ అంశాలను కూడా ఇది పరిష్కరించదు' అని రణధీర్? జైస్వాల్ తెలిపారు.

### పటాల రూపకల్పనపై ప్రపంచవ్యాప్తంగా చర్చ

ప్రపంచ పటాల్లో ఖండాల పరిమాణాలు, ఆకృతులను ఎలా చూపించాలన్న అంశంపై కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సంప్రదాయ మర్కేటర్ ప్రొజెక్షన్‌లో భూమధ్యరేఖకు దూరంగా ఉన్న ప్రాంతాలు వాస్తవ పరిమాణం కంటే పెద్దవిగా కనిపిస్తాయన్న విమర్శలు ఉన్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా ఖండాల విస్తీర్ణాలను సాపేక్షంగా ఖచ్చితంగా చూపించే ఈక్వల్-ఏరియా ప్రొజెక్షన్లను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తాజా యూఎన్ తీర్మానం తీసుకొచ్చారు. ఇది సెప్టెంబర్ 4న ఆమోదం పొందింది. కరెక్ట్? ది మ్యాప్? అనే నినాదంతో ఐరాస సర్వసభ్య సమావేశంలో ఆఫ్రికాలోని టోగో దేశం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి భారత్?తో సహా 164 దేశాలు మద్దతు తెలిపాయి. అమెరికా ఒక్కటే మాత్రం వ్యతిరేకంగా ఓటు వేసింది. ఎస్టోనియా, జార్జియా, లిథువేనియా, మోల్డోవా, సెర్బియా, ఉక్రెయిన్ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. అయితే ఈ కొత్త ప్రపంచ పటంలో భారత్?, ఆఫ్రికాలు ప్రస్తుతానికి కంటే పెద్దగా కనిపించనున్నాయి. అమెరికా కొంత చిన్నదిగా కనిపించనుంది. అయితే దేశాల వాస్తవ సరిహద్దుల్లో ఎటువంటి మార్పులు ఉండవు. 16వ శతాబ్దంలో నౌకాయానం



కోసం రూపొందించిన మర్కేట పటాన్ని ఐరాస తీర్మానం కాలం చెల్లినదిగా ప్రకటించింది. ప్రపంచ పటాన్ని మరింత కచ్చితంగా చూపే కొత్త పటాన్ని ప్రామాణికంగా ప్రకటిస్తూ ఐరాస ప్రవేశపెట్టిన తీర్మానం ఉద్దేశాన్ని మేం స్వాగతిస్తున్నాం అని ఐరాసలో భారత ప్రతినిధి రఘు పురీ పేర్కొన్నారు. తీర్మానంపై ఓటింగ్ సందర్భంగా భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. మరింత కచ్చితమైన, సమతుల్యమైన కార్టోగ్రఫీ విధానాలను ప్రోత్సహించాలన్న తీర్మానం ఉద్దేశాన్ని భారత్ స్వాగతిస్తోందని ఐరాసలోని భారత శాశ్వత మిషన్ ఫస్ట్ సెక్రటరీ రఘు పూరీ తెలిపారు. ప్రపంచ భౌగోళిక స్వరూపాన్ని, వివిధ ప్రాంతాల పరిమాణాలను సమాజాలు ఎలా అర్థం చేసుకుంటాయన్న విషయంలో పటాలకు కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు. అందువల్ల ప్రపంచ పటాల్లో భూభాగాల వాస్తవ విస్తీర్ణానికి తగిన ప్రాతినిధ్యం ఉండటం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ తీర్మానికి మద్దతు ఇవ్వడానికి ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్?ను సమర్థించినట్లుగా భావించకూడదని తెలిపారు. తీర్మానాన్ని విస్తృతంగా ఈక్వల్ ఏరియా మ్యాప్? ప్రొజెక్షన్స్? వినియోగించడం, వాటిని పరిగణనలోకి తీసుకోవడాన్ని ప్రోత్సహించేదిగా మాత్రమే అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. నిర్దిష్టంగా ఈక్వల్ ఎర్త్ లేదా మరేదైనా ఒకే పట విధానాన్ని ఆమోదిస్తున్నట్లు భావించరాదని స్పష్టం చేశారు.

## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

ప్రధాని నరేంద్ర మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. దిల్లీ యూనివర్సిటిలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ విద్య, ఉద్యోగాలు, యువజన సంక్షేమం గురించి మాట్లాడకుండా, దానిని రాజకీయ ప్రచారంగా మార్చేశారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై రాజకీయ ముద్రలు వేస్తున్నారని విమర్శించారు. విమర్శనాత్మక ప్రశ్నలను అణచివేయడానికి, పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి విపక్షాలను కించపరిచే విశేషణాలను వాడడం ఆయనకు అలవాటుగా మారిందని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. "ప్రధాని మోదీ- మీరు నిన్న దిల్లీ యూనివర్సిటీలోని ఎస్?ఆర్?సీసీని సందర్శించారు. దేశ యువత, విద్య, వారి భవిష్యత్తుపై మాట్లాడడానికి అది ఒక మంచి అవకాశం. కానీ మీరు యువత వేసే ప్రశ్నలను ఎదుర్కొనేందుకు బదులుగా, మీ ప్రసంగం కాస్త మరో రాజకీయ ప్రచారంగా మార్చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నలను అణచివేయడానికి, సొంత వైఫల్యాలను దాచడానికి మీరు ప్రతిపక్షాలకు కొత్త విశేషణాలను సృష్టిస్తున్నారు. నారాజ్ ఫూఫా (కోపదారి మేనమామ), దిమాగీ నక్సల్, అర్బన్ నక్సల్, ఖాన్ మార్కెట్ గ్యాంగ్, ఆందోళనజీవి, పరాన్నజీవి ఇలా చాలా విశేషణాలు మారుతూ ఉన్నప్పటికీ, మీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు మాత్రం మారడం లేదు."


### ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

యువత రిపోర్ట్ కార్డులో పెరుగుతున్న నిరుద్యోగం, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్‌లు, ఖరీదైన విద్య, తగ్గిపోతున్న స్కాలర్‌షిప్ అవకాశాలు, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి లాంటివి ఉన్నాయని ఖర్గే పేర్కొన్నారు. "మోదీ- మీరు అందనంత దూరంలో ఉన్నప్పుడే మీకు ప్రత్యేక పరిచయ కార్యక్రమం అవసరం అవుతుంది. మోదీ తన రిపోర్టు కార్డు చూపించారు. దేశ యువత కూడా తన రిపోర్టు కార్డుతో సిద్ధంగా ఉంది. ఆ రిపోర్టు కార్డులో నిరుద్యోగం, ఏళ్ల తరబడి నిలిచిపోయిన ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్?లతో ఇబ్బందిపడుతున్న విద్యార్థులు, రోజురోజుకూ ఖరీదు అవుతున్న విద్య, తగ్గిపోతున్న స్కాలర్‌షిప్ అవకాశాలు, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి మొదలైనవి ఉన్నాయి. అందుకే విద్యార్థుల గొంతుక వినండి. సమస్యను పక్కదారి పట్టించడం వల్ల అవి పరిష్కారం కావు" అని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### యాంగ్రీ అంకుల్స్

శనివారం ప్రధాని మోదీ శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ శతాబ్ది ఉత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను విమర్శించేవారిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారిని 'యాంగ్రీ అంకుల్స్' అని అభివర్ణించారు. మోదీ ఎస్ఆర్‌సీసీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "ఈ క్యాంపస్ వెలుపల, మీకు ఒక కొత్త ప్రపంచం కనిపిస్తుంది. మీరు రెండు రకాల వ్యక్తులను కలుస్తారు. మొదటి రకం వారు సమాజం శక్తిని దేశ శక్తిగా మార్చే వ్యక్తులు. ఇక రెండో రకం వాళ్లు ఏ పని ప్రారంభమైనా యాంగ్రీ అంకుల్‌లాగా మారిపోతారు. ప్రతి పనిని వ్యతిరేకించడమే వారి పని. వారికి ఒకే ఒక డైలాగు తెలుసు- 'దీని అవసరం ఏముంది'. మేము ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహాన్ని (స్టాట్యూ ఆఫ్ యూనిటీ) నిర్మిస్తున్నప్పుడు, కొందరు ఫూఫాలు (అసంతృప్తితో ఉండే బంధువులు) దీని అవసరం ఏముందని అన్నారు. మేము హైస్పీడ్ రైళ్లు, యూపీఐ ప్రారంభించినప్పుడు కూడా అలానే అన్నారు. కానీ వారందరికీ భారతదేశం తగిన సమాధానం ఇచ్చింది. దేశానికి అవసరమైన పనిని చేయడానికి భారతదేశాన్ని ఎవరూ అపలేరు" అన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీపై ఖర్గే విమర్శలు గుప్పించారు.

## విద్యార్థుల గొంతు వినండి



మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థుల సమస్యలకు కారణం కేవలం ఒక పరీక్ష లేదా నియామక ప్రక్రియ కాదని, మొత్తం వ్యవస్థపై వారికి నమ్మకం దెబ్బతినడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల గొంతు విని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే 'ఛత్రోం కీ గూంజ్' (విద్యార్థుల ప్రతిధ్వని) మరింత బిగ్గరగా వినిపిస్తుందని హెచ్చరించారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఆదివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

మహారాష్ట్రలో విద్యార్థులు శాంతియుతంగా నిరసనలు చేపడుతున్నారని రాహుల్ గాంధీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పరీక్షలు, ఉద్యోగ నియామకాల్లో ఎదురవుతున్న సమస్యలతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇది ఒక్క అంశానికి పరిమితమైన సమస్య కాదని, విద్యా వ్యవస్థ, నియామక ప్రక్రియ, ప్రభుత్వ సంస్థలపై విద్యార్థుల్లో నమ్మకం సన్నగిల్లిందని పేర్కొన్నారు. బీజేపీ పాలనలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని రాహుల్ ఆరోపించారు. పేపర్ లీకులు, నియామకాలు నిలిచిపోవడం వంటి అంశాలు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా విద్యా ఖర్చులు భరించలేని స్థాయికి చేరాయని, హాస్టళ్లలో సరైన సౌకర్యాలు లేవని విమర్శించారు. హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, నాణ్యత లేని ఆహారం వంటి సమస్యలను కూడా ఆయన ప్రస్తావించారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ)లోనూ మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

"మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. దీనికి కారణం కేవలం ఒక పరీక్ష లేదా నియామకం కాదు. మొత్తం వ్యవస్థపై పూర్తిగా దెబ్బతిన్న విశ్వాసమే. కేంద్ర ప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వం అయినా, ప్రతి విద్యార్థి బీజేపీ పాలన వల్ల బాధపడుతున్నారు. పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలు, భరించలేని విద్యా ఖర్చు, హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, విషంలాంటి ఆహారం, డీబీటీలో మోసాలు. ఇప్పుడు ఎంపీఎస్సీ వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థను తమ ఆధీనంలోకి తీసుకుని, దాని విశ్వసనీయతను నాశనం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారు చేస్తున్న ప్రతి డిమాండ్ సమర్థనీయమైనదే. ప్రభుత్వం వారి గొంతు విని తక్షణ చర్యలు తీసుకోవాలి. లేకపోతే న్యాయం జరిగే వరకు విద్యార్థుల ఈ ప్రతిధ్వని మరింత బిగ్గరగా వినిపిస్తూనే ఉంటుంది"

### ఎంపీఎస్సీపై తీవ్ర వ్యాఖ్యలు

మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీఎస్సీ) వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థ విషయంలోనూ రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఎంపీఎస్సీని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుని, దాని విశ్వసనీయతను నాశనం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంపీఎస్సీ నిర్వహించే పరీక్షలను ఆశ్రయించే అభ్యర్థులకు ఆ సంస్థపై నమ్మకం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం చేస్తున్న ప్రతి డిమాండ్ సమర్థనీయమైనదేనని ఆయన అన్నారు. విద్యార్థుల ఆందోళనలను ప్రభుత్వం అణచివేయడం లేదా నిర్లక్ష్యం చేయడం కాకుండా, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మహారాష్ట్రలో ప్రస్తుతం ఉన్న నియామక పరీక్షల విధానంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. పరీక్షా విధానాన్ని మరింత పారదర్శకంగా, సురక్షితంగా, విశ్వసనీయంగా మార్చేందుకు అవసరమైన చర్యలను ఈ కమిటీ సూచించనుంది. ప్రశ్నపత్రాల తయారీ, వాటి పరిశీలన, ప్రశ్నపత్రాల గోప్యత, సురక్షిత నిర్వహణ వంటి అంశాలను కమిటీ పరిశీలించనుంది. అలాగే పరీక్షా కేంద్రాల నిర్వహణ, భద్రత, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, అవకతవకల నివారణ వంటి అంశాలపైనా దృష్టి పెట్టనుంది.

### ఫిర్యాదుల పరిష్కారంపైనా దృష్టి

పరీక్షల నిర్వహణలో వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం ఎలా ఉండాలి? అభ్యర్థుల ఫిర్యాదులను వేగంగా ఎలా పరిష్కరించాలి? పరీక్ష రాసే అభ్యర్థులకు మెరుగైన అనుభవం కల్పించేందుకు ఎలాంటి మార్పులు చేయాలి? అనే అంశాలను కూడా కమిటీ పరిశీలించనుంది. మహారాష్ట్రలో గిరిజన విద్యార్థులు, ఉద్యోగార్థులు పలు సమస్యలపై ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా హాస్టల్ పరిస్థితులు, విద్యార్థుల భద్రత, పరీక్ష పత్రాల లీకేజీలు వంటి అంశాలపై నిరసనలు జరిగాయి. విద్యార్థులు, ఉద్యోగార్థుల కీలక డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించి, పరీక్షల సంస్కరణల కోసం కమిటీని ఏర్పాటు చేసింది.

## సంపాదకీయం

# హిందువుల ఐక్యతే వీహెచ్‌పీ లక్ష్యం

హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలనే మహోన్నత సంకల్పంతో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆవిర్భవించింది. శ్రీకృష్ణ జన్మాష్టమి పవిత్ర పర్వదినంతో ముడిపడి ఉన్న విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి హిందువులోనూ ధర్మచైతన్యాన్ని మేల్కొలిపే సందర్భం. ధర్మం కోసం నిలబడటం, సమాజాన్ని సంఘటితం చేయడం, బలహీనులకు అండగా నిలవడం, సత్యాన్ని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత అనే స్ఫూర్తిని ఈ ఆవిర్భావ దినోత్సవం మనకు గుర్తుచేస్తున్నది. 1964లో ముంబైలో సాధుసంతులు, ధార్మిక పెద్దలు, సామాజిక నాయకులు కలిసి విశ్వహిందూ పరిషత్‌కు పురుడుపోశారు. భిన్నమైన మతాలు, పీఠాలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక సంస్థలు, సాధుసంతులను ఒకే వేదికపైకి తీసుకురావడం వెనుక ఉన్న ఆలోచన అత్యంత విశాలమైనది. దేశంలోని హిందువులందరినీ ఒకే సంప్రదాయంలోకి తీసుకురావడం కాదు.. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ 'మనమంతా హిందూ సమాజానికి చెందినవారమే' అనే ఆత్మీయ భావనను బలపరచడం విశ్వహిందూ పరిషత్ ప్రధాన లక్ష్యం. సాధుసంతుల మార్గదర్శకత్వం, సమాజంలోని వివిధ వర్గాల సహకారం, కార్యకర్తల అంకితభావంతో వీహెచ్‌పీ తన ప్రస్థానాన్ని విస్తరించుకుంటూ వస్తోంది. హిందూ సమాజ చైతన్య ప్రస్థానంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి ఉద్యమం ముఖ్యమైన ఘట్టం. శ్రీరామ జన్మభూమిలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మించాలనే ఆకాంక్షను దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖపాత్ర పోషించింది. దీర్ఘకాలిక న్యాయ, సామాజిక, ప్రజా ప్రక్రియల అనంతరం అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం సాకారం కావడం కోట్లాది హిందువుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. విశ్వహిందూ పరిషత్ దశాబ్దాలుగా సేవ, సంస్కారం, సమరసత, ధర్మజాగరణ, గోరక్షణ, దేవాలయ పరిరక్షణ, సామాజిక చైతన్యం వంటి అనేక రంగాల్లో పనిచేస్తోంది. సమాజంలో అవసరమైన వర్గాలకు విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలు అందించడం, గిరిజన మారుమూల ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం వీహెచ్‌పీ ప్రధాన బాధ్యత. విపత్తుల సమయంలో బాధితులకు సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా పరిషత్ సేవా భావాన్ని ముందుకు తీసుకెళ్తోంది. హిందూ సమాజంలో ఏ వర్గం వెనుకబడినా అది మొత్తం సమాజం వెనుకబడినట్లేననే భావనతో సామాజిక సమరసతకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. కుల, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి హిందువూ పరస్పరం సోదరభావంతో మెలగాలి. ఇదే సనాతన ధర్మం మనకు నేర్పే మానవీయ విలువ. నేడు హిందువులు ప్రపంచంలోని అనేక దేశాల్లో నివసిస్తున్నారు. విదేశాల్లో జన్మించిన హిందూ యువతరానికి భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు, పండుగలు, సంప్రదాయాలు, దేవాలయాలు, ధార్మిక వారసత్వం గురించి అవగాహన కల్పించడం ఒక ముఖ్యమైన బాధ్యత. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజాన్ని అనుసంధానించే వేదికగా విశ్వహిందూ పరిషత్ పాత్ర మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటోంది. 'ప్రపంచంలో ఎక్కడ హిందువు ఉన్నా.. అతని సాంస్కృతిక మూలాలు భారతీయ సనాతన సంప్రదాయంతో అనుసంధానమై ఉండాలి' అనే భావనను బలపరచడం అవసరం. భారత భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక విద్యతో పాటు మన సంస్కృతి, చరిత్ర, కుటుంబ విలువలు, దేశభక్తి, సేవాభావం, ధర్మబద్ధమైన జీవన విధానం గురించి కూడా యువత తెలుసుకోవాలి. ధర్మం అంటే కేవలం దేవాలయానికి వెళ్లడం లేదా పూజలు చేయడం మాత్రమే కాదు. ధర్మం అంటే సత్యం, న్యాయం, కర్తవ్యం, సేవ, త్యాగం, పరస్పర గౌరవం, సమాజం పట్ల బాధ్యత. ఈ విశాలమైన ధర్మ భావనను యువతలో పెంపొందించడమే నేటి అవసరం. హిందూ సమాజంలోని ప్రతి కుటుంబం ధర్మం పట్ల అవగాహన కలిగి ఉండాలి. ప్రతి గ్రామంలో ధర్మచైతన్యం పెరగాలి. ప్రతి యువకుడిలో సేవాభావం పెంపొందాలి. ప్రతి కుటుంబంలో సంస్కారం బలపడాలి. ప్రతి హిందువు మరో హిందువును తన సోదరుడిగా భావించే పరిస్థితి ఏర్పడాలి. శ్రీకృష్ణుడు గీతలో చేసిన కర్తవ్యబోధనే మనకు మార్గదర్శకం. ధర్మం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి, సమాజ సేవలో పాల్గొనే ప్రతి కార్యకర్త, సంస్కృతి పరిరక్షణకు కృషి చేసే ప్రతి కుటుంబం... హిందూ సమాజ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది. ఈ పవిత్ర శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా, విశ్వహిందూ పరిషత్ 62వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని "హిందవః సోదరాః సర్వే" (హిందువులందరూ సోదరులే) అనే భావంతో హిందూ సమాజం మరింత సంఘటితం కావాలని, సనాతన ధర్మం శాశ్వత విలువలను ప్రపంచానికి మరింత బలంగా చాటాలని మనమందరం సంకల్పిద్దాం.

# అక్షరం నుండి అభ్యున్నతి
# సెప్టెంబర్ 8 అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



అక్షరం ఒక్కటే -- అది చీకట్లో వెలుగు తెస్తుంది.. అజ్ఞానంలో జ్ఞానం నింపుతుంది.. బానిసత్వంలో స్వేచ్ఛను ఊపిరి పీల్చుకునేలా చేస్తుంది. 1966లో యునెస్కో ప్రకటించిన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం 2026కి చేరుకుని, సరిగ్గా 60 ఏళ్ల తన ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటోంది. ఈ సందర్భంగా యునెస్కో నిర్దేశించిన నేపథ్యం -- "ప్రజలకు, భూగోళానికి, అభ్యున్నతికి అక్షరాస్యత" (Literacy for people, planet and prosperity) -- కేవలం పాఠ్యపుస్తకపు నినాదం కాదు; అది నేటి మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లకు పరిష్కారం. ప్రపంచంలో ఇంకా 739 మిలియన్ల మందికి అక్షరాస్యత లేకపోవడం, భారతదేశంలో 80.9% సగటు అక్షరాస్యత ఉన్నా 22% పైగా ప్రజలు ఇంకా నిరక్షరాస్యులుగా ఉండటం, ప్రత్యేకించి మన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 72.6%తో దేశంలోనే అడుగున, తెలంగాణ 76.9%తో జాతీయ సగటు కంటే వెనుకబడి ఉండటం -- ఇవన్నీ ఈ రోజు మనం ఆగి ఆలోచించాల్సిన వాస్తవాలు.

అక్షరాస్యత అనేది గణాంకాల పట్టికలోని సంఖ్య కాదు; అది ఒక వ్యక్తి ఆత్మవిశ్వాసం, ఒక కుటుంబం ఆర్థిక స్థిరత్వం, ఒక సమాజం ప్రజాస్వామ్య శక్తి. ఒక దేశం భవిష్యత్తు పునాది. ఈ 60వ వార్షికోత్సవ సందర్భంగా ప్రపంచ వేదిక నుండి మన గ్రామాల వరకూ, అక్షరం వల్ల కలిగే పరివర్తన.. ఇంకా మిగిలిన సవాళ్లు, ఆ సవాళ్లను అధిగమించే ఉద్యమాల ఆవశ్యకత అంతే అవసరం. ఎందుకంటే, అక్షరం చదివిన ప్రతి ఒక్కరూ ఒక కొవ్వొత్తి వెలిగించినట్లే -- ఆ వెలుగు ఒంటరిది కాదు, అది లక్షల కొవ్వొత్తులను వెలిగించే శక్తి కలిగి ఉంటుంది. అక్షరాస్యత ఒక ప్రాథమిక మానవ హక్కు. ఇది ఇతర మానవ హక్కుల ఆస్వాదనకు, స్వేచ్ఛకు, ప్రపంచ పౌరసత్వానికి తలుపులు తెరుస్తుంది. నేటి డిజిటల్ యుగంలో కేవలం చదవడం, రాయడం మాత్రమే సరిపోదు. మీడియా, సమాచార అక్షరాస్యతను కూడా పాఠ్యాంశాల్లో భాగం చేయాలని యునెస్కో సూచిస్తోంది.

**ప్రపంచంలో పురోగతి.. సవాళ్లు**

– ప్రపంచవ్యాప్తంగా అక్షరాస్యత రంగంలో గణనీయమైన పురోగతి సాధించారు. యునెస్కో గణాంకాల ప్రకారం, ప్రస్తుతం ప్రపంచ జనాభాలో 86% కంటే ఎక్కువ మంది చదవడం, రాయడం వచ్చు. 1979లో ఇది కేవలం 68% మాత్రమే. యువత (15-24 సంవత్సరాలు) అక్షరాస్యత రేటు 93% కాగా, వయోజన అక్షరాస్యత రేటు 88%గా ఉంది. అయితే ఇంకా ఎంతో చేయాల్సి ఉంది. 2024 నాటికి కనీసం 73.9 కోట్ల మంది యువకులు, వయోజనులు ప్రాథమిక అక్షరాస్యతా నైపుణ్యాలు లేకుండానే ఉన్నారు. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా 10 మంది పిల్లల్లో నలుగురు చదవడంలో కనీస నైపుణ్యాన్ని కూడా సాధించడం లేదు. 2023లో 27.2 కోట్ల మంది పిల్లలు, కౌమారదశలో ఉన్నవారు పాఠశాలకు దూరంగా ఉన్నారు. ప్రాథమిక పాఠశాల పూర్తి చేయాల్సిన వయస్సులో, సగం మంది విద్యార్థులు మాత్రమే చదవడంలో కనీస ప్రావీణ్యతను సాధిస్తున్నారు. ఉప-సహారా ఆఫ్రికాలో 29% మంది యువకులు మాత్రమే ఉన్నత మాధ్యమిక విద్యను పూర్తి చేస్తుంటే, ప్రపంచ సగటు 62% అక్షరాస్యతలో ప్రాంతీయ అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయి. అక్షరాస్యత పేదరికాన్ని తగ్గిస్తుంది, ఉపాధి అవకాశాలను పెంచుతుంది. ఆరోగ్యం, స్థిరమైన అభివృద్ధిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. మహిళలు అక్షరాస్యులైతే వారి కుటుంబాల ఆరోగ్యం, విద్యపై, ముఖ్యంగా బాలికల విద్యపై తక్షణ ప్రభావం పడుతుంది.

**భారతదేశంలో..**

– భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు అక్షరాస్యత రేటు కేవలం 14% మాత్రమే. నేటికి భారతదేశం అక్షరాస్యత రంగంలో కొంతమేరకు పురోగతి సాధించింది. 2023-24 నాటికి ఏడేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గలవారిలో భారతదేశ సగటు అక్షరాస్యత రేటు 80.9%కి చేరుకుంది. పురుషుల అక్షరాస్యత 87.2% కాగా, మహిళల అక్షరాస్యత 74.6%. మొత్తం లింగ అంతరం 14.4 శాతం పాయింట్లుగా ఉంది. అయితే యువత (15-24 సంవత్సరాలు) మధ్య ఈ అంతరం 3.8 శాతం పాయింట్లకు తగ్గడం గమనార్హం. ఇది యువతరంలో అక్షరాస్యత వేగంగా పెరుగుతున్నదని సూచిస్తుంది.

?దేశంలో రాష్ట్రాల వారీగా అక్షరాస్యతలో పెద్ద తేడాలు కనిపిస్తున్నాయి. మిజోరం 98.2% అక్షరాస్యతతో అగ్రస్థానంలో ఉండగా, లక్షద్వీప్ 97.3%, నాగాలాండ్ 95.7%, కేరళ 95.3% అక్షరాస్యత కలిగి ఉన్నాయి. మేఘాలయ (94.2%), త్రిపుర (93.7%), చండీగఢ్ (93.7%), గోవా (93.6%), పుదుచ్చేరి (92.7%), మణిపూర్ (92%) వంటి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు అధిక అక్షరాస్యత కలిగి ఉన్నాయి.

?భారత ప్రభుత్వం అక్షరాస్యతను పెంచడానికి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. సార్వత్రిక విద్యా హక్కు చట్టం, సర్వ శిక్షా అభియాన్, ఉన్నత విద్యలో రిజర్వేషన్లు, డిజిటల్ సాక్షరత కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. గ్రామీణ-పట్టణ అంతరం, లింగ అంతరం, సామాజిక-ఆర్థిక అంతరాలు ఇంకా సవాలుగా ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో వాస్తవాలు

– తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రెండూ సవాళ్లను ఎదుర్కొంటున్నాయి.

- PLFS 2023-24 సర్వే డేటా ప్రకారం అక్షరాస్యత రేటు 72.6%. ఇది భారతదేశంలోనే అతి తక్కువ అక్షరాస్యత రేటు. ఈ విషయంలో బీహార్ (74.3%) కూడా ఆంధ్రప్రదేశ్ కంటే మెరుగ్గా ఉంది. నీతి ఆయోగ్ 2026 మేలో విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఆంధ్రప్రదేశ్ లో పదో తరగతి పూర్తయ్యాక ఇంటర్మీడియట్ కు వెళ్లే విద్యార్థుల సగటు 76% కాగా, 24% మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు. మాధ్యమిక స్థాయిలో చదువు మానేస్తున్న వారి సంఖ్య 15.5%గా అత్యధికంగా ఉంది. ఇది ఆంధ్రప్రదేశ్లో విద్యా వ్యవస్థలో లోపాలను ఎత్తిచూపుతోంది.

తెలంగాణ అక్షరాస్యత రేటు 76.9%గా ఉంది. 2011 జనగణనలో ఇది 72% ఉండగా, ఒక దశాబ్దంలో 76.9%కి పెరిగింది. తెలంగాణలో 18-24 సంవత్సరాల వయస్సు గలవారిలో అక్షరాస్యత రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉంది. ఈ వయస్సు వారిలో పురుషుల అక్షరాస్యత 90%, మహిళల అక్షరాస్యత 79.5%. ఉన్నత విద్యలో స్త్రీల నమోదు 41.6% కాగా, పురుషుల నమోదు 38.5%. ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానంలో తెలంగాణ గణనీయమైన పురోగతి సాధించింది. 2025-26 ఖీచీ అసెస్మెంట్ ప్రకారం, 35% మంది విద్యార్థులు దాదాపు అన్ని వాక్యాలను చదవగలరు. ఇది 2022-23 అసెస్మెంట్ (9%) కంటే నాలుగు రెట్లు మెరుగు. తెలుగు వాక్యాల పఠనం 35%కి, ఆంగ్లం 4% నుండి 29%కి, ఉర్దూ 40%కి చేరుకుంది.

సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రాలు..

భారతదేశంలో 'సంపూర్ణ అక్షరాస్యత' (100% అక్షరాస్యత) అనేది ఒక గణాంకపరమైన లక్ష్యం మాత్రమే కాదు; అది ఒక రాష్ట్రం యొక్క సామాజిక, ఆర్థిక, పాలనా పరిపక్వతకు నిదర్శనం. ఇటీవలి సంవత్సరాలలో, ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉల్లాస్ (ఖుూాూా) కార్యక్రమం వల్ల, అనేక రాష్ట్రాలు ఈ లక్ష్యాన్ని సాధించాయి.

– మిజోరం2025 మే 20న, మిజోరం అధికారికంగా భారతదేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించిన మొదటి రాష్ట్రంగా ప్రకటించబడింది. ఆ సమయంలో దాని అక్షరాస్యత రేటు 98.2%గా ఉంది. మిజోరం తర్వాత, గోవా సంపూర్ణ అక్షరాస్యత సాధించిన రెండవ రాష్ట్రంగా అవతరించింది. ఇది 99.72% అక్షరాస్యత రేటును కలిగి ఉంది. త్రిపు 2025 జూన్ 23న, మూడవ రాష్ట్రంగా అధికారికంగా ప్రకటించబడింది. దీని అక్షరాస్యత రేటు 95.6%గా ఉంది.

ఈ రాష్ట్రాలు 95% కంటే ఎక్కువ అక్షరాస్యత రేటును కలిగి ఉన్నప్పటికీ, '100%' అనేది ఒక ప్రకటనాత్మక లక్ష్యం. వాస్తవ ప్రపంచంలో, జనాభా గణాంకాలలో చిన్న లోపాలు, లేదా చాలా మారుమూల ప్రాంతాల్లో నిరక్షరాస్యులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి, ఇది ఆ రాష్ట్రాలు దాదాపు సార్వత్రిక అక్షరాస్యతను సాధించాయని సూచిస్తుంది.

? కేరళ విషయంలో ఒక ప్రత్యేకత. సాధారణ అక్షరాస్యతలో కేరళ ఎప్పుడూ అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, దాని అక్షరాస్యత రేటు 95.3%. అయితే, కేరళ 100% డిజిటల్ అక్షరాస్యత సాధించిన మొదటి భారతీయ రాష్ట్రంగా ప్రకటించబడింది. అంటే, కేరళలోని ప్రతి ఒక్కరికీ డిజిటల్ సాధనాలను ఉపయోగించడం వచ్చని అర్థం.

అక్షరాస్యత ఉద్యమాల ఆవశ్యకత..

దేశంలో అక్షరాస్యత ఉద్యమాల ఆవశ్యకత గురించి మాట్లాడుకోవాలంటే, మొదట కొన్ని మౌలిక వాస్తవాలను అర్థం చేసుకోవాలి. ప్రపంచ బ్యాంకు ప్రమాణాల ప్రకారం, 2011 జనగణన నాటికి భారతదేశంలో 15 ఏళ్లు పైబడిన వారి అక్షరాస్యత రేటు 69.3% మాత్రమే. ఇది మనం సాధారణంగా చెప్పుకునే 80.9% (7 ఏళ్లు పైబడిన వారి) సంఖ్యకు చాలా భిన్నంగా ఉంటుంది. ఈ 11 శాతం పాయింట్ల అంతరం, మన దేశంలో పెద్దల అక్షరాస్యత ఇంకా ఎంత లోతైన సవాలుగా ఉందో చెబుతుంది. ఈ అంతరంలో ఉన్న వారు యాదృచ్ఛికంగా కాదు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, దళితులు, ఆదివాసీలు, కాలానుగుణ వలస కూలీలు, మారుమూల ప్రాంతాల ప్రజలు. భారతీయ విద్యావ్యవస్థ శతాబ్దాలుగా కొనసాగుతున్న కుల వివక్ష, పేదరికం వలసల కారణంగా ఈ వర్గాలను చాలా వరకు విద్యా పరిధిలోకి తీసుకురాలేకపోయింది. ఈ సామాజిక వాస్తవాలను గుర్తించకుండా కేవలం సగటు గణాంకాలతో సంతృప్తి చెందడం సరికాదు . ఇక్కడే అక్షరాస్యతా ఉద్యమాల ఆవశ్యకత నిజంగా మొదలవుతుంది. అక్షరాస్యత అనేది కేవలం అక్షరాలు చదవడం, రాయడం మాత్రమే కాదు. ఈ నాటి సాంకేతిక యుగంలో, దాని నిర్వచనం చాలా విస్తృతమైంది. నేడు అక్షరాస్యత అంటే లెక్కలు చేయడం, డిజిటల్ సాధనాలను ఉపయోగించడం, ఆర్థిక వ్యవహారాలు నిర్వహించడం, పౌర జీవితంలో పూర్తిగా పాల్గొనే సామర్థ్యం కూడా. మధ్యప్రదేశ్ టోని ఒక చిన్న గ్రామంలో దియా బాయి అనే మహిళ ఒకప్పుడు బ్యాంకు నుండి డబ్బు తీసుకోవడానికి లేదా ఏదైనా పథకానికి దరఖాస్తు చేయడానికి ఇతరుల సహాయం కోసం ఎదురుచూసేది. నేడు, ఆమె స్వయంగా ఆ పనులు చేయడమే కాకుండా, తన గ్రామంలోని ఇతర మహిళలకు మార్గదర్శిగా నిలుస్తోంది.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్షరాస్యత అభివృద్ధి చెందుతున్నప్పటికీ, జాతీయ సగటు (80.9%) కంటే ఇంకా వెనుకబడి ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో, మహిళల్లో అక్షరాస్యత మరింత తక్కువగా ఉండటం ఆందోళనకరం.

– అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం 2026 అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను, దాని 60 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తు చేసుకునే సందర్భం. మన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా అక్షరాస్యతను పెంచే ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే సంపూర్ణ అక్షరాస్యత సాధించాలంటే మరింత వేగవంతమైన కృషి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, లింగ అసమానతల తొలగింపు, నాణ్యమైన విద్యా బోధన అవసరం. ఎందుకంటే అక్షరాస్యత కేవలం అక్షరాలను గుర్తించడం మాత్రమే కాదు -- అది వ్యక్తి స్వేచ్ఛకు, సమాజ అభివృద్ధికి, దేశ ప్రగతికి పునాది.

కొలనుపాక కుమారస్వామి
9963720669, వరంగల్.

## తలాపునే గోదావరి, తాలిపేరు.. బీడు భూమిగా ఏజెన్సీ కోనసీమ

### వర్షాల కోసం రైతన్నల ఎదురు చూపులు



**దుమ్ముగూడెం :** ఏజెన్సీ కోనసీమగా పేరున్న దుమ్ముగూడెం మండలంలో ఈ ఏడాది వరిపంట సాగు చేయడం రైతులకు కష్టంగా మారింది. మండలంలో పంటలు వేసినప్పటికీ వర్షాలు లేకపోవడంతో సాగునీరు కరువై పంటలు బీడుగా మారుతున్నాయి. మండలంలోని పైడాకుల మడుగులో చిన గుబ్బలమంగి ప్రాజెక్టు ఆయకట్టు కింద 2,550 ఎకరాల వరి సాగు ప్రతి ఏటా చేస్తుంటారు. వర్షాకాలంలో మూడుసార్లు నిండితే పంటలు పండుతాయి. కానీ ఈసారి ఎగువన చత్తీస్‌గఢ్ లో వర్షాలు లేకపోవడంతో నీరు రాలేదు. ఈ ఏడాది రైతులు నార్లు పోసి ఎదురు చూస్తున్నారు. అలాగే చిన నల్లబెల్లి చెరువు ఆయకట్టు 410 ఎకరాలు సాగులో ఉంది. కాగా ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో రైతులు నార్లు పోసి ఎదురు చూస్తున్నారు. ముందుగా కొంత వర్షం పడటంతో నాట్లు వేశారు. గుబ్బలమంగి ప్రాజెక్టు కింద 2,500 ఎకరాలు ఉండగా 500 ఎకరాలు మాత్రమే వరి సాగు చేశారు. నల్లబెల్లి చెరువు కింద 25 ఎకరాలు సాగు చేశారు. మిగతా భూమంతా బీడు భూములుగా మారాయి. తలాపునే తాలిపేరు కెనాల్ ఉంది. తూరుబాక వరకు తాలిపేరు కెనాల్ ద్వారా సాగునీరు వెళ్తుంది. కాని ఆ ప్రాంతంలో చెరువులు నింపడానికి ఉపయోగం లేదని రైతులు అంటున్నారు. గోదావరి పక్కన ఉన్నప్పటికీ తాలిపేరు గోదావరి నదులు ఉన్నప్పటికీ మాకు ఉపయోగం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో చిన్నగుబ్బలమంగి ప్రాజెక్టును ఆర్ఆర్ఆర్ పథకంలో పెట్టి అభివృద్ధి చేశారు. అనంతరం దీని నిర్వహణ మరిచిపోవడంతో ఇప్పుడు నీరు లేక వెలవెలబోతుంది.

# ఆ ఒక్క విజయం.. పాక్ క్రికెట్ పతనం ప్రారంభం!

పాకిస్థాన్ క్రికెట్ జట్టు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్షోభానికి ఆ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ యూసుఫ్ ఒక విచిత్రమైన కారణాన్ని చూపాడు. దుబాయ్‌లో జరిగిన 2021 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ (౨20 ఔజ 2021)లో భారత్‌పై పాకిస్థాన్ 10 వికెట్ల తేడాతో గెలిచిన తర్వాత తమ జట్టు పతనం మొదలైందని అభిప్రాయపడ్డాడు. ఆ విజయం తర్వాత కొంతమంది ఆటగాళ్లు తాము ఏదో గొప్ప విజయం సాధించామని విర్రవీగారని, కెప్టెన్సీ కోసం నెలకొన్న పోటీ డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలను సృష్టించిందని పేర్కొన్నాడు.
“2021లో భారత్‌పై మేం గెలిచాం. ఆ మ్యాచ్ మాకు చాలా నష్టం కలిగించింది. ఎందుకంటే ఆ విజయం తర్వాత, తాము ఏదో గొప్ప విజయాన్ని సాధించామని కొందరు ఆటగాళ్లు భావించడం మొదలుపెట్టారు. ఆ తర్వాత ఏం చేయాలో వారికి అర్థం కాలేదు. మంచి ప్రదర్శన చేస్తున్నప్పుడు వినయంగా ఉండాలి. అహంకారంతో ప్రవర్తిస్తూ అగౌరవంగా వ్యవహరిస్తే సమస్యలు వస్తాయి. పాకిస్థాన్ క్రికెట్‌లో అటువంటి సమస్యలు చాలానే తలెత్తాయి. జట్టులోని ప్రతి ఒక్కరూ కెప్టెన్ కావాలని ప్రయత్నించారు. దాని పర్యవసానాలు ఇప్పటికీ పాకిస్థాన్ క్రికెట్‌కు నష్టం కలిగిస్తున్నాయి. భారత్‌పై విజయం తర్వాత వన్డే, టీ20 ప్రపంచ కప్‌లు, ఆసియా కప్‌లు, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ చెత్త ప్రదర్శన చేసింది. జట్టు నుంచి మంచి ఫలితాలు రాబట్టడానికి పీసీబీ ఎన్నో ప్రయత్నాలు చేసింది. కెప్టెన్లు, కోచ్‌లు, సహాయక సిబ్బందిని మార్చింది. అయినా ఏ



ఆటగాడూ ముందుకు వచ్చి బాధ్యత తీసుకోలేదు” అని మహ్మద్ యూసుఫ్ పేర్కొన్నాడు.
2021 టీ20 ప్రపంచ కప్‌లో టీమ్ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో 152 పరుగుల లక్ష్యాన్ని పాక్ ఒక్క వికెట్ నష్టపోకుండా ఛేదించింది. ఓపెనర్లు బాబర్ అజామ్ (68౨), మహ్మద్ రిజ్వాన్ (79౨) నాటౌట్‌గా నిలిచి జట్టుకు ఘన విజయం అందించిన విషయం తెలిసిందే. పొట్టి వరల్డ్ కప్ చరిత్రలో భారత్‌పై పాక్ గెలవడం అదే మొదటిసారి. ఇక, మహిళల క్రికెట్లో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్‌పై తిరుగులేని ఆధిపత్యం చలాయిస్తున్న భారత జట్టు.. ఆసియా కప్‌లోనూ పైచేయి సాధించింది. శనివారం గ్రూప్-ఎలో తన చివరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన 7 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసింది.

## మా అక్కలు ప్లాన్ చేస్తే మేము ఆచరిస్తాం’

మహిళల ఆసియా కప్ 2026లో భారత మహిళా క్రికెటర్ శ్రీ చరణి తన ప్రదర్శనతో అదరగొడుతుంది. శనివారం పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 ఓవర్లు వేసిన శ్రీ చరణి కేవలం ఏడు పరుగులు మాత్రమే ఇచ్చి మూడు కీలక వికెట్లు తీసింది. మ్యాచ్‌లో చేసిన ప్రదర్శనకు గానూ శ్రీ చరణి ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’ అవార్డు దక్కించుకుంది. అవార్డు తీసుకున్న అనంతరం శ్రీ చరణి మాట్లాడింది. ‘నా ప్రదర్శన పట్ల సంతృప్తిగా ఉన్నా. మహిళల క్రికెట్ ఆడుతూ దేశానికి సేవ చేయడం గొప్ప విషయంగా భావిస్తున్నా. అయితే ప్రతీ మ్యాచ్‌కు జట్టులోని స్పిన్నర్లమంతా ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకుంటాం. నాతో పాటు ప్రేమ రావత్, దీప్తి శర్మ, రాధా యాదవ్ కలిసి మ్యాచ్‌లో ఎలా బౌలింగ్ చేయాలనేది చర్చించుకుంటాం. దీప్తి, రాధా దీదీలు చెప్పే ప్రతి సలహాను మైదానంలో అమలు చేయడానికి ప్రయత్నిస్తాం. 50 వికెట్ల మార్క్‌కు ఒక్క వికెట్ దూరంలోఎ ఉన్నప్పటికీ, వాటిని నేను పట్టించుకోను. బౌలింగ్‌పైనే నా



దృష్టంతా పెట్టాలనుకుంటున్నా. ఇక నాతో పాటు బౌలింగ్‌లో వికెట్లు తీసిన ప్రేమ రావత్‌కు కూడా మంచి భవిష్యత్తు ఉంది. ఆమెది సహజమైన ప్రతిభ. ఫీల్డింగ్, బ్యాటింగ్, బౌలింగ్ అన్నీ సమానంగా ఉంటాయి. బౌలర్లకు సహకరించే వికెట్‌పై సుమారు 120 పరుగులు అనేది మంచి స్కోరు కింద లెక్కే. ఇకపై కూడా నా ప్రదర్శనను ఇలాగే కొనసాగించాలనుకుంటున్నా’ అని చెప్పుకొచ్చింది. మ్యాచ్ విషయానికొస్తే పాకిస్తాన్‌పై భారత మహిళల జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 18.1 ఓవర్లలో 55 పరుగులకు ఆలౌటైంది.

## స్పోర్ట్స్

# పట్టువదలని విక్రమార్కులు.. తొలిసారి చైనా మాస్టర్స్ విజేతగా సాత్విక్ జోడీ..!



భారత డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ -- చిరాగ్ శెట్టి ఖాతాలో మరో టైటిల్ చేరింది. చైనా మాస్టర్స్(జప్ట్రఅఖు మీుర్వతీం) సెమీస్‌లో సంచలన విజయంతో ఫైనల్ చేరిన ఈ జోడీ.. ఆఖరి పోరులో చైనా జంటను చిత్తు చేసింది. ఆదివారం జరిగిన ఫైనల్లో హే జీ టింగ్ -- రెన్ గ్జియాంగ్‌పై అద్భుతం విజయంతో విజేతగా నిలిచింది సాత్విక్ -- చిరాగ్ జంట. తొలి సెట్ కోల్పోయినా ఆత్మవిశ్వాసం కోల్పోకని భారత జోడీ వరసగా రెండు సెట్లలో గెలుపొందింది. దాంతో.. చైనా షట్లర్లకు నిరాశే మిగిలింది.
చైనా మాస్టర్స్‌లో సాత్విక్ సాయిరాజ్ -- చిరాగ్ శెట్టి ద్వయం ఛాంపియన్‌గా నిలిచింది. పురుషుల డబుల్స్‌లో అంచనాలు అందుకుంటూ ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జంట ధాటికి చైనా షట్లర్లు చేతులెత్తేశారు. తొలి సెట్‌ను 11-21తో కోల్పోయిన సాత్విక్ జోడీ ఒత్తిడికి లోనవ్వలేదు. రెండో సెట్‌లో గొప్పగా ఆడి హే జీ టింగ్ -- రెన్ గ్జియాంగ్‌కు 21-13తో షాకిచ్చింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ భారత ద్వయం చెలరేగింది. ఫలితంగా 21-17తో సెట్‌ను గెలుపొందడంతో పాటు టైటిల్‌నూ సొంతం చేసుకుందీ స్టార్ జోడీ. గతంలో రెండుసార్లు(2023, 2025) ఈ టోర్నీలో రన్నరప్‌గా నిలిచిన సాత్విక్ చిరాగ్ .. ఈసారి తమ కలను సాకారం చేసుకుంటూ విజేతగా నిలిచారు. మొత్తంగా ఈసీజన్‌లో వీరికి ఇది రెండో టైటిల్. ఈమధ్యే ఈ జంట సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టైటిల్‌ను గెలిచింది.

# అనిపిస్తున్న కృతి శెట్టి లేటెస్ట్ పిక్స్.. వీకెండ్ లుక్ చూస్తే ఫిదా కావాల్సిందే!

టాలీవుడ్ లో ఉప్పెన సినిమాలో బెబమ్మగా పరిచయమై తొలి చిత్రంతోనే సౌత్ ఇండియా వ్యాప్తంగా కుర్రకారు గుండెల్లో స్థానం సంపాదించుకుంది కృతి శెట్టి. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, మలయాళ భాషల్లోనూ వరుస సినిమాలు చేస్తూ నేటితరం క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతోంది. తాజాగా ఈ భామ ‘వీకెండ్ వైబ్స్’ అంటూ సోషల్ మీడియాలో షేర్ చేసిన క్యాజువల్, క్లీన్-గర్ల్ లౌంజ్‌వేర్ ఫొటోషూట్ పిక్స్ ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతూ అందరినీ ఆకట్టుకుంటున్నాయి.



లైమ్ గ్రీన్ దుస్తుల్లో ఆకట్టుకుంటున్న రాయ్ లక్ష్మి

**సింపుల్ అండ్ స్టైలిష్ లౌంజ్‌వేర్ లుక్:**

తాజా ఫొటోషూట్‌లో కృతి శెట్టి చాలా సింపుల్‌గా, అంతే స్టైలిష్‌గా కనిపిస్తోంది. రిబ్బ్‌డ్ నిట్ క్రాప్డ్ ట్యాంక్ టాప్, దానికి మ్యాచింగ్ వైడ్-లెగ్ నిట్ ప్యాంట్స్ ధరించి ఇంట్లో ప్రశాంతంగా గడిపే క్యాజువల్ వీకెండ్ లుక్‌ను ప్రదర్శించింది. ఇక సన్-హైలైటెడ్ బ్రౌన్ హెయిర్ వేవ్స్ భుజాలపై పడుతుండగా, న్యూడ్ లిప్‌స్టిక్, లైట్ మేకప్‌తో మినిమల్ హై-ఫ్యాషన్ స్ట్రీట్ స్టైల్‌ను ఎంతో పర్‌ఫెక్ట్‌గా మేనేజ్ చేసి అభిమానులను మైమరపింపజేస్తోంది.



**‘ఉప్పెన’ నుంచి ‘మనమే’ వరకు బిజీ బిజీ:**

తన డెబ్యూ మూవీ ‘ఉప్పెన’ నటనకు గాను ఫిల్మ్‌ఫేర్, సైమా వంటి ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్న కృతి, ఆ తర్వాత వరుస ప్రాజెక్టులతో బిజీగా మారింది. ఇటీవలే శర్వానంద్‌తో కలిసి నటించిన ‘మనమే’ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఇక నటనతో పాటు అందంతోనూ మెప్పిస్తున్న ఈ కన్నడ కుట్టికి దక్షిణాదిలో వరుస అవకాశాలు తలుపు తడుతున్నాయి.

**2040 కాన్సెప్ట్‌తో ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’:**

తాజాగా విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్, ఎస్. జె. సూర్యలతో కలిసి ఆమె నటించిన సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’ థియేటర్లలోకి వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇక 2040 నాటి టెక్నాలజీ ప్రపంచం నేపథ్యంలో సాగే ఈ సినిమాలో కృతి ‘ధీమా’ అనే ఆన్‌లైన్ ఇన్‌ఫ్లుయెన్సర్ పాత్రలో కనిపించింది. తన నిజ జీవితానికి దగ్గరగా ఉన్న ఈ పాత్రలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. వెండితెరపై నటనతో అలరించడమే కాకుండా, సోషల్ మీడియాలో తన గ్లామరస్ అండ్ స్టైలిష్ పిక్స్‌తో నిరంతరం అభిమానులకు టచ్‌లో ఉంటోంది కృతి శెట్టి. తక్కువ వయసులోనే అవార్డులు, హిట్లు సాధిస్తూ టాలెంట్, గ్లామర్ రెండింటినీ సమంగా బ్యాలెన్స్ చేస్తున్న ఈ క్యూట్ బ్యూటీ.. రాబోయే రోజుల్లో సౌత్ ఇండస్ట్రీలో మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయం..



అందమైన ఐవరీ రంగు చీరలో అద్భుతంగా కనిపిస్తున్న జాన్వీ కపూర్

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com